RNI.No. TELTEL/2010/32434

TELANGANA RISING 2047

# అన్వేషణ నేత్రం

ఎడిటర్ : గోళ్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 84 | ఆదివారం 26 జులై 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00



### బొద్దింకలతో
## పెట్టుకోవద్దు: అభిజీత్ దీప్కే

కేంద్ర మంత్రి పదవికి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై చేయడంపై సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే స్పందించారు. జంతర్ మంతర్ వేదికగా ఆయన మాట్లాడుతూ బొద్దింకల సత్తా అందరికీ తెలిసొచ్చిందని అన్నారు. నీట్ పేపర్ లీక్ బాధితులకు న్యాయం దక్కిందని వ్యాఖ్యానించారు. బొద్దింకలు ఒకసారి వస్తే వెళ్లగొట్టడం సాధ్యం కాదని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. ఇది విద్యార్థుల విజయమని అన్నారు.

2



### పరీక్షల అక్రమాల నిరోధక సవరణ
## బిల్లు-2026 డ్రాఫ్ట్ విడుదల చేసిన కేంద్రం

దేశంలో నిరుద్యోగ యువత భవిష్యత్తుతో ఆడుకుంటున్న పేపర్ లీకేజీలు, పరీక్షల అక్రమాలకు శాశ్వతంగా చెక్ పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం సత్వర అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా ఇవాళ(శనివారం) 'పబ్లిక్ పరీక్షల అక్రమాల నిరోధక సవరణ బిల్లు-2026' డ్రాఫ్ట్‌ను కేంద్రం విడుదల చేసింది. ఈ కీలక సవరణ బిల్లును రేపు (ఆదివారం) లోక్‌సభలో ప్రవేశపెట్టనున్నట్లు సమాచారం.

2



2

### కేంద్రానికి యువత గుణపాఠం
## చెప్పింది: ప్రియాంక గాంధీ

కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడంపై కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ హర్షం వ్యక్తం చేశారు. ఇది దేశ యువత సాధించిన విజయమని ఆమె పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజల ఆకాంక్షలే అంతిమమని, యువత తమ గళాన్ని వినిపించి కేంద్ర ప్రభుత్వానికి గుణపాఠం చెప్పిందని అన్నారు.



### కేంద్ర విద్యాశాఖ మంత్రి
# ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా

- విద్యాశాఖ బాధ్యతలను ఎవరు చేపడతారనే అంశంపై ఆసక్తి
- త్వరలోనే కొత్త విద్యాశాఖ మంత్రిని నియమించే అవకాశం
- కేంద్ర ప్రభుత్వం ఎట్టకేలకు దిగొచ్చినట్లైంది
- విద్యా వ్యవస్థ ప్రక్షాళన దిశగా ఇది కీలక పరిణామం

**కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేశారు. నీట్ పోటీ పరీక్షల్లో పేపర్ లీక్, పరీక్షల నిర్వహణపై తలెత్తిన వివాదాలు, విద్యార్థుల ఆందోళనల నేపథ్యంలో ఈ పరిణామం చోటు చేసుకుంది.**

నీట్ పరీక్ష ప్రశ్నపత్రం లీక్ వెలుగులోకి రావడంతో కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు వచ్చాయి. దేశవ్యాప్తంగా వేలాది మంది విద్యార్థులు నిరసనలు చేపట్టి, పేపర్ లీక్‌లపై కఠిన చర్యలు తీసుకోవాలని, అలాగే కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం పరీక్షల వ్యవస్థలో సంస్కరణలకు శ్రీకారం చుట్టింది. పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (ప్రివెన్షన్ ఆఫ్ అన్‌ఫెయిర్ మీన్స్) సవరణ బిల్లు--2026 ముసాయిదాను విడుదల చేసి, పేపర్ లీక్‌లు, పరీక్షల అక్రమాలపై కఠిన శిక్షలు, భారీ జరిమానాలు, ఫాస్ట్ ట్రాక్ కోర్టులు, కాలపరిమితిలో విచారణ వంటి కీలక నిబంధనలను ప్రతిపాదించింది.




వార్త 2లో



2

## యువత భవిష్యత్తు కోసమే ఈ నిర్ణయం..

రాజీనామా లేఖలో ధర్మేంద్ర ప్రధాన్ భావోద్వేగం

## 'నా టికెట్ రాజ్‌గోపాల్ ఇవ్వలేదు'.. ఎమ్మెల్యే మందుల సామెల్ సంచలన వ్యాఖ్యలు

2



### మైక్రో ఇరిగేషన్
## కంపెనీలతో మంత్రి తుమ్మల భేటీ..

2

**రైతులకు అండగా నిలవాలని పిలుపు..**



తెలంగాణ సచివాలయంలో మైక్రో ఇరిగేషన్ కంపెనీలతో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమావేశమయ్యారు. ఎల్-నినో సమయంలో రైతులకు అండగా నిలవాలని మైక్రో ఇరిగేషన్ కంపెనీలకు తుమ్మల పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎల్-నినో సవాళ్లకు డ్రిప్, తుంపర సేద్యమే పరిష్కార మార్గమని ఆయన పేర్కొన్నారు. డ్రిప్ వ్యవస్థల ఏర్పాటును వేగవంతం చేయాలని ఆ కంపెనీలకు మంత్రి సూచించారు. పెండింగ్‌లో ఉన్న డ్రిప్ పనులకు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. బీఎంఎస్, బీఓక్యూలను పూర్తి చేసి వెంటనే అనుమతుల కోసం పంపాలని ఆదేశించారు.

### తాగునీటి సమస్య పరిష్కారానికి 100 రోజుల
## యాక్షన్ ప్లాన్ సిద్ధం: మంత్రి సీతక్క

2

మిషన్ భగీరథపై మంత్రి సీతక్క ఈరోజు(శనివారం) రాష్ట్ర సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. తాగునీటి సమస్యలు రాకుండా 100 రోజుల యాక్షన్ ప్లాన్ సిద్ధంగా ఉందన్నారు. సింగూరు, పాలేరు నీటి నిల్వలపై నిరంతరం పర్యవేక్షించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రోజువారీ రిజర్వాయర్ల నీటిమట్టాలను సమీక్షించాలని సూచించారు. స్థానిక నీటి వనరులను వినియోగించేలా కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. బోర్‌వెల్స్ వద్ద రీఛార్జింగ్ పిట్స్, రైన్‌వాటర్ హార్వెస్టింగ్ పనులు వేగవంతం చేయాలని తెలిపారు.



## ప్రతి నీటి చుక్క సంరక్షించుకోవాలి - పర్యావరణాన్ని కాపాడాలి: మంత్రి పొన్నం

**హైదరాబాద్:**

ప్రతి నీటి చుక్క సంరక్షించుకోవాలి – పర్యావరణాన్ని కాపాడాలనే నినాదం, రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ పాయింట్ తో పాటు మొక్కలు నాటాలని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని సైఫాబాద్ సైన్స్ కాలేజీ ప్రాంగణంలో జలమండలి ఆధ్వర్యంలో వర్షపు నీటి సంరక్షణ పై అవగాహన కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. వర్షపు నీటిని సంరక్షించి జలవనరులు కాపాడుకోవాలని ప్రతిజ్ఞా చేయించారు. వర్షపు నీటి సంరక్షణ లో భాగంగా సైఫాబాద్ సైన్స్ కాలేజీ లో రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ ఇంజక్షన్ పాయింట్ , రెయిన్ వాటర్ ఫిట్స్, హార్వెస్టింగ్ బోర్ వెల్స్ లను ప్రారంభించారు.

# కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా

## విద్యాశాఖ బాధ్యతలను ఎవరు చేపడతారనే అంశంపై ఆసక్తి

## త్వరలోనే కొత్త విద్యాశాఖ మంత్రిని నియమించే అవకాశం

## కేంద్ర ప్రభుత్వం ఎట్టకేలకు దిగొచ్చినట్లైంది

## విద్యా వ్యవస్థ ప్రక్షాళన దిశగా ఇది కీలక పరిణామం

ఢిల్లీ, అన్వేషనేత్రం ప్రతినిధి






కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేశారు. నీట్ పోటీ పరీక్షలో పేపర్ లీక్, పరీక్షల నిర్వహణపై తలెత్తిన వివాదాలు, విద్యార్థుల ఆందోళనల నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకుంది. నీట్ పరీక్ష ప్రశ్నపత్రం లీక్ వెలుగులోకి రావడంతో కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు వచ్చాయి. దేశవ్యాప్తంగా వేలాది మంది విద్యార్థులు నిరసనలు చేపట్టి, పేపర్ లీక్‌లపై కఠిన చర్యలు తీసుకోవాలని, అలాగే కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం పరీక్షల వ్యవస్థలో సంస్కరణలకు శ్రీకారం చుట్టింది. పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (ప్రివెన్షన్ ఆఫ్ అన్‌ఫెయిర్ మీన్స్) సవరణ బిల్లు--2026 ముసాయిదాను విడుదల చేసి, పేపర్ లీక్‌లు, పరీక్షల అక్రమాలపై కఠిన శిక్షలు, భారీ జరిమానాలు, ఫాస్ట్ ట్రాక్ కోర్టులు, కాలపరిమితిలో విచారణ వంటి కీలక నిబంధనలను ప్రతిపాదించింది. మరోవైపు, ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాతో కేంద్ర మంత్రివర్గంలో విద్యాశాఖ బాధ్యతలను ఎవరు చేపడతారనే అంశంపై ఆసక్తి నెలకొంది. త్వరలోనే కొత్త విద్యాశాఖ మంత్రిని నియమించే అవకాశం ఉంది. అయితే రాజీనామాపై కేంద్ర ప్రభుత్వం నుంచి అధికారిక ప్రకటన, రాష్ట్రపతి ఆమోదం, తదుపరి బాధ్యతల కేటాయింపుపై పూర్తి వివరాలు వెలువడాల్సి ఉంది. ఇదిలా ఉండగా, విద్యార్థి సంఘాలు ఈ పరిణామాన్ని స్వాగతిస్తూ, పరీక్షల వ్యవస్థలో పారదర్శకత, బాధ్యులపై కఠిన చర్యలు, దీర్ఘకాలిక సంస్కరణలు అమలు చేయాలని కేంద్రాన్ని కోరుతున్నాయి. దీంతో.. నీట్ (చీజుజు) ప్రశ్నపత్రం లీకేజీ వ్యవహారానికి సంబంధించి కాక్రోచ్ జనతా పార్టీ (జజీూ) చేపట్టిన తీవ్ర ఆందోళనలు, తెచ్చిన ఒత్తిడికి కేంద్ర ప్రభుత్వం ఎట్టకేలకు దిగొచ్చినట్లైంది. లీకేజీ వివాదంపై నిరుద్యోగ యువత, విద్యార్థి సంఘాల తరఫున జజీూ పట్టుబట్టడంతో, ఈ ఉదంతానికి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేశారు. జజీూ సుదీర్ఘ పోరాటం, డిమాండ్ల నేపథ్యంలో కేంద్రం తలొగ్గక తప్పలేదని, విద్యా వ్యవస్థ ప్రక్షాళన దిశగా ఇది కీలక పరిణామంగా కనిపిస్తోంది.

## బొద్దింకలతో పెట్టుకోవద్దు: అభిజీత్ దీప్కే

ఇంటర్నెట్ డెస్క్: అన్వేషనేత్రం ప్రతినిధి

కేంద్ర మంత్రి పదవికి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై చేయడంపై సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే స్పందించారు. జంతర్ మంతర్ వేదికగా ఆయన మాట్లాడుతూ బొద్దింకల సత్తా అందరికీ తెలిసొచ్చిందని అన్నారు. నీట్ పేపర్ లీక్ బాధితులకు న్యాయం దక్కిందని వ్యాఖ్యానించారు. బొద్దింకలు ఒకసారి వస్తే వెళ్లగొట్టడం సాధ్యం కాదని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. ఇది విద్యార్థుల విజయమని అన్నారు. తమని తాము బాధ్యాలుగా భావిస్తున్న వారిని దారిలోకి తేవాల్సిన అవసరం ఉందని అన్నారు. యువత ఓట్లతోనే వారు నేడు అధికారంలో ఉన్నారని అన్నారు. ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదని చెప్పారు. పాలకులను అదుపులో ఉంచాల్సిన అవసరం ఉందని కూడా ఉన్నారు.తాము పెట్టిన రెండు డిమాండ్స్ ఇంకా మిగిలే ఉన్నాయని దీప్కే అన్నారు. అవి సాధించేవరకూ ముందుకు సాగుతూనే ఉంటామని అన్నారు. మరికొద్ది సేపట్లో సీజేపీ ప్రతినిధులు కేంద్ర మంత్రులతో సమావేశం కానున్న నేపథ్యంలో ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు ప్రాధాన్యం ఏర్పడింది. నీట్ పేపర్ లీక్‌కు బాధ్యత వహిస్తూ తాను తప్పుకుంటున్నట్టు కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఎక్స్ వేదికగా ప్రకటించిన విషయం తెలిసిందే.

## పరీక్షల అక్రమాల నిరోధక సవరణ బిల్లు-2026 డ్రాఫ్ట్ విడుదల చేసిన కేంద్రం

ఢిల్లీ, అన్వేషనేత్రం ప్రతినిధి

దేశంలో నిరుద్యోగ యువత భవిష్యత్తుతో ఆడుకుంటున్న పేపర్ లీకేజీలు, పరీక్షల అక్రమాలకు శాశ్వతంగా చెక్ పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం సత్వర అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా ఇవాళ(శనివారం) 'పబ్లిక్ పరీక్షల అక్రమాల నిరోధక సవరణ బిల్లు-2026' డ్రాఫ్ట్‌ను కేంద్రం విడుదల చేసింది. ఈ కీలక సవరణ బిల్లును రేపు (ఆదివారం) లోక్‌సభలో ప్రవేశపెట్టనున్నట్లు సమాచారం. పరీక్షల వ్యవస్థలో పారదర్శకతను పెంచడం, ముఠాల అక్రమాలను అరికట్టడమే లక్ష్యంగా ఈ చట్టంలో అత్యంత కఠినమైన నిబంధనలను పొందుపరిచారు.

### చట్టంలోని కీలక ముఖ్యాంశాలు.. కఠిన చర్యలు

పరీక్షల్లో సాధారణ మోసాలు, అక్రమాలకు పాల్పడితే విధించే జైలు శిక్షను 5 నుంచి 10 ఏళ్లకు పెంచారు. దాంతో పాటు రూ.50 లక్షల వరకు జరిమానా విధించనున్నారు. పేపర్ లీకేజీలకు పాల్పడే వ్యవస్థీకృత ముఠాలు (రాతీస్త్రుఘఅఱఓవఎ +ఘఅస్త్రం) గ్యాంగ్‌లకు గరిష్ఠంగా రూ.10 కోట్ల వరకు భారీ జరిమానా విధించేలా ప్రతిపాదనలు చేశారు. పరీక్షలు నిర్వహించే ఏజెన్సీలు లేదా సర్వీస్ ప్రొవైడర్లు అక్రమాలకు పాల్పడితే రూ. 5 కోట్ల జరిమానా విధిస్తారు. అక్రమాలకు పాల్పడిన సంస్థలను 8 ఏళ్ల పాటు బ్లాక్‌లిస్ట్‌లో ఉంచుతారు.కేసు నమోదైన 2 నెలల లోపే సమగ్ర విచారణ పూర్తి చేయడం తప్పనిసరి. కేసులను వేగంగా పరిష్కరించేందుకు ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయనున్నారు. ఛార్జ్‌షీట్ దాఖలైన 3 నెలల వ్యవధిలోనే కోర్టు విచారణ పూర్తి చేసి తుది తీర్పు వెలువరించాల్సి ఉంటుంది. తీర్పులపై అప్పీళ్లను హైకోర్టులోని ఇద్దరు న్యాయమూర్తుల బెంచ్ మాత్రమే విచారిస్తుంది. ఈ అప్పీళ్లను కూడా 3 నెలల్లోపు పరిష్కరించాలని స్పష్టమైన నిబంధన విధించారు.

## యువత భవిష్యత్తు కోసమే ఈ నిర్ణయం..

### రాజీనామా లేఖలో ధర్మేంద్ర ప్రధాన్ భావోద్వేగం

ఢిల్లీ, అన్వేషనేత్రం ప్రతినిధి

దేశవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపిన నీట్ (చీజుజు-ఖ+) పరీక్షల నిర్వహణలో అక్రమాలు, నిరసనల నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేశారు. ఈ మేరకు ఆయన ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి తన రాజీనామా లేఖను పంపినట్లు ఎక్స్ (ట్విట్టర్) వేదికగా అధికారికంగా వెల్లడించారు. లేఖ ద్వారా ఆయన పరీక్షల నిర్వహణ, ఆ తర్వాత చోటుచేసుకున్న పరిణామాలు, రాజీనామా నిర్ణయానికి దారితీసిన పరిస్థితులను దేశ ప్రజలకు సుదీర్ఘంగా వివరించారు.

### లేఖలోని ముఖ్యాంశాలు

మే 3 నీట్ పరీక్ష, తక్షణ చర్యలు: మే 3, 2026న జరిగిన చీజుజు-ఖ+ పరీక్షలో అక్రమాలు జరిగినట్లు గుర్తించగానే ప్రభుత్వం తక్షణమే స్పందించిందని ధర్మేంద్ర ప్రధాన్ పేర్కొన్నారు. కేసును సీబీఐ (జదీ×) విచారణకు అప్పగించి, పరీక్షను రద్దు చేసి, తిరిగి నిర్వహించేందుకు తేదీలను ప్రకటించామని చెప్పారు. అంతేకాకుండా, వచ్చే ఏడాది నుంచి ఈ పరీక్షను కంప్యూటర్ ఆధారిత (జదీు - జశీఎజూబవతీ దీఞంవఎ ువర్) విధానంలో నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు.

### 20 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు కోసం

రాష్ట్ర ప్రభుత్వాలు, జిల్లా యంత్రాంగం, తల్లిదండ్రుల సహకారంతో జూన్ 21, 2026న 20 లక్షల మందికి పైగా విద్యార్థులకు పునఃపరీక్షను విజయవంతంగా నిర్వహించామని గుర్తుచేశారు. జులై 16న విడుదల చేసిన ఫలితాల్లో పేద వర్గాలకు చెందిన అనేక మంది ప్రతిభావంతులైన విద్యార్థులు మంచి ర్యాంకులు సాధించారని లేఖలో పేర్కొన్నారు.

### బాధ్యత నుంచి తప్పుకోలేదు

తొలి రోజు నుంచే ఈ ఘటనకు తానే పూర్తి బాధ్యత వహించానని, పరీక్షల మాఫియా కారణంగా ఏ ఒక్క ప్రతిభావంతుడైన విద్యార్థి భవిష్యత్తు పాడవకుండా చూసేందుకు కట్టుబడి ఉన్నానని స్పష్టం చేశారు.

### రాజీనామా నిర్ణయానికి అసలు కారణం

జంతర్-మంతర్ వద్ద జరుగుతున్న ఆందోళనలు, గత 10 రోజులుగా దేశంలో నెలకొన్న పరిస్థితులపై ధర్మేంద్ర ప్రధాన్ ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల సమయం వృథా కాకూడదనే: విద్యార్థులు చట్టపరమైన చిక్కుల్లో పడకుండా, వారి విలువైన సమయాన్ని చదువు, కెరీర్‌పై మాత్రమే కేటాయించాలని ఆకాంక్షించారు. దేశ వ్యతిరేక శక్తులకు అవకాశం ఇవ్వకుండా: ఈ ఆందోళన పరిస్థితులను దేశ వ్యతిరేక శక్తులు తమ స్వార్థానికి వాడుకోకూడదని, దేశ ఐక్యత దెబ్బతినకూడదనే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. రాజకీయ భ్రమల్లోకి యువత వెళ్లకుండా: యువతను కొందరు బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్న వ్యక్తులు తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేయడం తనను తీవ్రంగా కలిచివేసిందని లేఖలో పేర్కొన్నారు.

### కృతజ్ఞతలు

నాలుగు దశాబ్దాలుగా విద్యా రంగానికి సేవ చేసే అవకాశం లభించిందని, ప్రధాని మోదీ నాయకత్వంలో దేశానికి సేవ చేయడం తన అదృష్టమని ధర్మేంద్ర ప్రధాన్ అన్నారు. శ్రీ జగన్నాథుని ఆశీస్సులతో భవిష్యత్తులోనూ భారత్ మాత, ఒడిశా ప్రజలు, దేశ యువత ఆకాంక్షల్ని నెరవేర్చడం కోసం నిరంతరం శ్రమిస్తానని ఆయన తన లేఖలో పేర్కొన్నారు.

## కేంద్రానికి యువత గుణపాఠం చెప్పింది: ప్రియాంక గాంధీ

ఇంటర్నెట్ డెస్క్: అన్వేషనేత్రం ప్రతినిధి

కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడంపై కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ హర్షం వ్యక్తం చేశారు. ఇది దేశ యువత సాధించిన విజయమని ఆమె పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజల ఆకాంక్షలే అంతిమమని, యువత తమ గళాన్ని వినిపించి కేంద్ర ప్రభుత్వానికి గుణపాఠం చెప్పిందని అన్నారు. విద్యా వ్యవస్థలో నెలకొన్న సమస్యలపై విద్యార్థులు చేసిన పోరాటం ఫలించిందని ప్రియాంక గాంధీ వ్యాఖ్యానించారు.

### విద్యార్థుల విజయం: ఖర్గే

కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా ఈ అంశంపై స్పందిస్తూ.. ఇది కోట్లాది మంది విద్యార్థుల విజయమని తెలిపారు. విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకురావాలనే లక్ష్యంతో విద్యార్థులు పెద్ద ఎత్తున ఉద్యమించారని, వారి పోరాటం దేశవ్యాప్తంగా చర్చకు దారితీసిందని అన్నారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం మరింత బాధ్యతగా వ్యవహరించాలని కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేశారు. విద్యా వ్యవస్థలో పారదర్శకత, నాణ్యత పెంచేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

## మైక్రో ఇరిగేషన్ కంపెనీలతో మంత్రి తుమ్మల భేటీ..

### రైతులకు అండగా నిలవాలని పిలుపు..

హైదరాబాద్:

తెలంగాణ సచివాలయంలో మైక్రో ఇరిగేషన్ కంపెనీలతో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమావేశమయ్యారు. ఎల్-నినో సమయంలో రైతులకు అండగా నిలవాలని మైక్రో ఇరిగేషన్ కంపెనీలకు తుమ్మల పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎల్-నినో సవాళ్లకు డ్రిప్, తుంపర సేద్యమే పరిష్కార మార్గమని ఆయన పేర్కొన్నారు. డ్రిప్ వ్యవస్థల ఏర్పాటును వేగవంతం చేయాలని ఆ కంపెనీలకు మంత్రి సూచించారు. పెండింగ్‌లో ఉన్న డ్రిప్ పనులకు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. బీఎంఎస్, బీఓక్యూలను పూర్తి చేసి వెంటనే అనుమతుల కోసం పంపాలని ఆదేశించారు. క్షేత్రస్థాయి పరిశీలన, పరిపాలనా అనుమతుల్లో జాప్యానికి తావివ్వొద్దని మంత్రి తుమ్మల సూచించారు. డ్రిప్ వ్యవసాయ పద్ధతిలో తక్కువ నీరు, విద్యుత్ ఉపయోగించి అధిక దిగుబడి సాధించవచ్చని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. పంటల వైవిధ్యీకరణకు మైక్రో ఇరిగేషన్ కీలకమని అన్నారు. ఆయిల్‌పామ్ సాగుకు డ్రిప్ సదుపాయాలను వెంటనే కల్పించాలని మైక్రో ఇరిగేషన్ కంపెనీలకు హుకుం జారీ చేశారు. అవగాహన కార్యక్రమాల్లో ఆయా కంపెనీలు తప్పనిసరిగా పాల్గొనాలని, పెండింగ్ బిల్లుల చెల్లింపునకు కృషి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. గత రెండేళ్లలో మైక్రో ఇరిగేషన్ కంపెనీలకు కాంగ్రెస్ ప్రభుత్వం రూ.400 కోట్లు చెల్లించిందని ఈ సందర్భంగా వెల్లడించారు. కంపెనీల పనితీరుపై జిల్లాల వారీగా నిరంతర సమీక్ష నిర్వహిస్తామని పేర్కొన్నారు. సూక్ష్మ సాగునీటి విస్తరణలో దేశానికి తెలంగాణ ఆదర్శంగా నిలవాలని మంత్రి తుమ్మల ఆకాంక్షించారు.

## తాగునీటి సమస్య పరిష్కారానికి 100 రోజుల యాక్షన్ ప్లాన్ సిద్ధం: మంత్రి సీతక్క

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

మిషన్ భగీరథపై మంత్రి సీతక్క ఈరోజు(శనివారం) రాష్ట్ర సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. తాగునీటి సమస్యలు రాకుండా 100 రోజుల యాక్షన్ ప్లాన్ సిద్ధంగా ఉందన్నారు. సింగూరు, పాలేరు నీటి నిల్వలపై నిరంతరం పర్యవేక్షించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రోజువారీ రిజర్వాయర్ల నీటిమట్టాలను సమీక్షించాలని సూచించారు. స్థానిక నీటి వనరులను వినియోగించేలా కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. బోర్‌వెల్స్ వద్ద రీఛార్జింగ్ పిట్స్, రైన్‌వాటర్ హార్వెస్టింగ్ పనులు వేగవంతం చేయాలని తెలిపారు. గ్రామాల వారీగా వాట్సాప్ గ్రూపులతో నీటి సరఫరాపై సమాచారం అందించాలని మంత్రి సూచనలు చేశారు. మహిళా సంఘాలు, సర్పంచ్‌లు, వార్డు సభ్యుల సమన్వయంతో నీటి నిర్వహణ చేపట్టాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు రాకూడదని మంత్రి స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా ఎల్‌నీనో పరిస్థితులు ఉన్నాయని.. ఆ ప్రభావం తెలంగాణ మీద కూడా ఉందని మంత్రి తెలిపారు. మిషన్ భగీరథ అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. తాగునీటి సమస్యలు తలెత్తకుండా ప్రతి 15 రోజులకు ఒకసారి సమీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. అశ్రద్ధ వహించినా.. అలసత్వం వహించినా ఉపేక్షించేది లేదని.. చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 16వ ఆర్థిక సంఘం నిధులను తాగునీటి అవసరాల కోసం వెచ్చించుకోవచ్చని తెలిపారు. తాగునీటికి మొదటి ప్రాధాన్యం నివ్వాలని కేంద్రం గైడ్లైన్స్ కూడా ఇచ్చిందన్నారు. ఎక్కడైనా గ్రామాల్లో తాగునీటి సమస్యలు ఏర్పడితే ఆర్థిక సంఘం నిధులతో మంచినీటిని సరఫరా చేయాలని మంత్రి ఆదేశించారు. ఎలాంటి పరిస్థితులు ఎదురైనా తాగునీరు ఇవ్వలేని పరిస్థితుల్లో ఉండొద్దన్నారు. పైప్ లీకేజీలు, రిపేర్ల కారణంగా ఏదైనా ఒక రోజు నీటిని సరఫరా చేయలేని పరిస్థితుల్లో.. గ్రామస్తులకు ముందుగానే సమాచారం ఇవ్వాలని, అందుకు అనుగుణంగా ప్రజలు సంసిద్ధంగా ఉంటారని చెప్పారు. ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో మిషన్ భగీరథ ఇంజనీర్లు మరింత జవాబుదారితనంగా ఉండాలని తెలిపారు. 2023లో కూడా ఇలాంటి పరిస్థితి ఎదురైనప్పుడు సమర్థవంతంగా పనిచేసి ఎక్కడా తాగునీటి సమస్య లేకుండా చేశామని గుర్తుచేశారు.

## 'నా టికెట్ రాజ్‌గోపాల్ ఇవ్వలేదు'.. ఎమ్మెల్యే మందుల సామెల్ సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్,

తుంగతుర్తిలో తప్పుడు వ్యక్తిని తీసుకొచ్చి టికెట్ ఇప్పించానంటూ మునుగోడు ఎమ్మెల్యే రాజ్‌గోపాల్ రెడ్డి చేసి వ్యాఖ్యలపై ఎమ్మెల్యే మందుల సామెల్ తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్‌గోపాల్.. పార్టీ మారి కాంగ్రెస్‌లోకి వచ్చారని.. ఆయన కంటే ముందు తానే కాంగ్రెస్‌లోకి వచ్చినట్లు చెప్పారు. కాంగ్రెస్ పార్టీలో టికెట్ ఇచ్చేది అధిష్ఠానం మాత్రమే అని చెప్పుకొచ్చారు. 'నాకు రెడ్లు ఓటేశారు, రాజ్‌గోపాల్ రెడ్డికి మాదిగలు ఓటేశారు. రెడ్లు, దళితులతోనే రాజ్యం నడవదు. నాకు టిక్కెట్ ఇచ్చింది ఏఐసీసీ. రాజగోపాల్ రెడ్డి కాదు. నా నియోజకవర్గానికి వచ్చి రోడ్డును పరిశీలించిని కోమటిరెడ్డి.. నాతో ఒక్కమాట కూడా చెప్పలేదు. మునుగోడులో నా క్యాడర్ కూడా ఉంది. మునుగోడులో రాజ్‌గోపాల్‌ను గెలిపించినందుకు నా క్యాడర్ బాధపడుతోంది' అని ఎమ్మెల్యే మందుల సామెల్ వ్యాఖ్యానించారు.





గత 32 సంవత్సరాల నుండి సుదీర్ఘంగా ఉద్యమ బాటలో నడిచిన ఉద్యమాన్ని ఊపిరిగా జాతి కోసం జాతి హక్కుల కోసం ఏబిసిడి వర్గీకరణ అమలకై నిరంతరం పోరాటం చేసిన కోదాడ ప్రాంతానికి చెందిన వ్యక్తి చింతాబాబు మాదిగ మలిదశ ఉద్యమ నాయకులు గౌరవనీయులు. వీ౹ాూ తెలంగాణ ఫౌండర్ జాతీయ అధ్యక్షులు. మేడి పాపయ్య మాదిగ నాయకత్వంలో కొనసాగుతూ పాపన్న ఆదేశాల మేరకు జిల్లాల్లో ఇన్చార్జిగా ఉంటూ వర్గీకరణ ఉద్యమే కాకుండా సమస్యలపై పోరాడిన వ్యక్తి చింతాబాబు మాదిగ నిన్న హైదరాబాదులో. సుప్రభాత హోటల్లో మేడి పాపన్న నాయకత్వంలో రాష్ట్ర కార్యవర్గం సమావేశం జరిగిన అనంతరంలో జాతీయ రాష్ట్ర నూతన కమిటీలో భాగంగా సీనియర్ నాయకులు చింతాబాబు మాదిగను
జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గా పాపన్న గారు నియమించిన
నేను చేసిన ఉద్యమానికి పాపన్న నాయకత్వంలో పని చేసినందుకు చాలా సంతోషిస్తూ నాకు ఇచ్చిన ఈ బాధ్యతను కచ్చితంగా జాతి కోసం జాతి పట్ల కోసం భవిష్యత్ కార్యాచరణ పై ముందుండి అందరితో కలుపుకొని కమిటీలు వేసి నేను పని చేస్తానని కోరుతున్నాను నాకు సహకరించిన జాతీయ కమిటీ రాష్ట్ర కమిటీ జిల్లా కమిటీకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నా

## తొలి ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని చెర్వుగట్టు జడల రామలింగేశ్వర స్వామి వారిని ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంగారు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు







గౌరవ ఎమ్మెల్యే గారికి ఆలయ అర్చకులు సాదర స్వాగతం పలుకగా ప్రత్యేక పూజలు నిర్వహించి, రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో, సుభిక్షంగా జీవించాలని, రాష్ట్రం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షిస్తూ ప్రార్థన చేశారు.ఆలయ అర్చకులు తొలి ఏకాదశి విశిష్టత ఆధ్యాత్మిక ప్రాముఖ్యత గురుంచి ఎమ్మెల్యే గారికి వివరించారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, అధికారులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

ఏడాది పొడవునా శ్రీమహావిష్ణువు ఆశీస్సులతో ప్రజలందరి జీవితాల్లో ఆరోగ్యం, ఐశ్వర్యం, శాంతి వెల్లివిరియాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ... ప్రజలందరికీ తొలి ఏకాదశి శుభాకాంక్షలు!









హైదరాబాద్ :-
రామన్నపేట మండలం నీర్నేముల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు నోముల ప్రవీణ్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన.,ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు..







# విద్యార్థుల భవిష్యత్తే దేశ భవిష్యత్తు -- ఢిల్లీ జంతర్ మంతర్ విద్యార్థుల పోరాటానికి కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ గారు సీఎం రేవంత్ రెడ్డి గార్ల పూర్తి మద్దతు

**దేశం నలుమూలల నుంచి విద్యార్థులు, యువత పెద్ద ఎత్తున తరలిరావాలి**

**-- డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు**

**న్యూఢిల్లీ, జూలై 25:**

న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద విద్యార్థుల హక్కుల పరిరక్షణ, విద్యా వ్యవస్థలో పారదర్శకత, న్యాయం కోసం కొనసాగుతున్న నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, రామకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ మాట్లాడుతూ, "విద్యార్థుల భవిష్యత్తే దేశ భవిష్యత్తు. విద్యార్థుల గొంతుకను అణచివేయడం కాదు, ఆలకించడం ప్రభుత్వ బాధ్యత" అని అన్నారు.దేశం నలుమూలల నుంచి విద్యార్థులు, యువత, ప్రజాస్వామ్యవాదులు జంతర్ మంతర్‌కు తరలివచ్చి ఈ ఉద్యమానికి మద్దతు తెలపాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ మరియు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థుల హక్కుల కోసం నిరంతరం అండగా నిలుస్తున్నారని పేర్కొన్నారు."అభిజిత్, దీపకా... మేమంతా మీకు అండగా ఉన్నాం. మీ పోరాటం ఒంటరిది కాదు. దేశవ్యాప్తంగా కోట్లాది మంది విద్యార్థులు, యువత, భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ మీ వెంటే నిలుస్తుంది" అని డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ తెలిపారు.బీజేపీ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడిందని విమర్శించిన ఆయన, కేంద్ర విద్యాశాఖ మంత్రి తన నైతిక బాధ్యతను స్వీకరించి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.





శాంతియుతంగా తమ హక్కుల కోసం పోరాడుతున్న విద్యార్థులపై నమోదైన అన్ని కేసులను తక్షణమే ఉపసంహరించుకోవాలని, విద్యార్థులను వేధించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు.అలాగే దేశంలో పరీక్షల నిర్వహణలో పారదర్శకత, బాధ్యత, విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం ప్రత్యేక "స్టూడెంట్స్ ప్రొటెక్షన్ యాక్ట్ (ౕబఽవత్ం ౖాతీశేవష్ఱశీఅ ాచ్ష్)" తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పేపర్ లీకులు, పరీక్షల్లో అక్రమాలు, నిర్లక్ష్యానికి పాల్పడిన వారిపై కఠిన శిక్షలు విధించేలా చట్టం రూపొందించాలని కోరారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు కేటీఆర్, కేసీఆర్ ప్రస్తుతం విద్యార్థులకు మద్దతు ప్రకటించడం ప్రజలను నమ్మించలేదని ఆయన విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పలు నియామక పరీక్షల పేపర్ లీకులు, పరీక్షల నిర్వహణలో జరిగిన వైఫల్యాల వల్ల వేలాది మంది విద్యార్థులు తీవ్రంగా నష్టపోయారని, ఆ ఘటనలను తెలంగాణ ప్రజలు ఇంకా మర్చిపోలేదని అన్నారు.చివరగా, "భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ విద్యార్థులు, యువత, రైతులు, కార్మికులు మరియు సమాజంలోని ప్రతి వర్గం న్యాయం కోసం చేసే పోరాటాలకు అండగా ఉంటుంది. విద్యార్థుల పోరాటం వ్యక్తుల కోసం కాదు, దేశ భవిష్యత్తు కోసం జరుగుతున్న పోరాటం" అని డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ స్పష్టం చేశారు.






RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

**సంపాదకీయం...**

# రెండు దశాబ్దాల ప్రజాప్రస్థానం



యాభై ఏళ్ల జీవితం.. రెండు దశాబ్దాల ప్రజాప్రస్థానం.. తెలంగాణ రాజకీయాల్లో కెటిఆర్ సాధించుకున్న ప్రత్యేక అధ్యాయం.. రాజకీయాల్లో ఒక నాయకుడి ప్రయాణాన్ని అంచనా వేయడం అంటే కేవలం ఆయన పదవులను, ఎన్నికల విజయాలను లెక్కించడం కాదు. ఒక సమాజం కోసం ఆయన కలలు ఏమిటీ, ఆ కలలను సాకారం చేసేందుకు చేసిన ప్రయత్నాలు ఏమిటీ, ప్రజల జీవితాల్లో ఆయన తీసుకొచ్చిన మార్పు ఎంతవరకు ప్రభావం చూపిందన్నదే నిజమైన కొలమానం. అలాంటి దృష్టితో చూసినప్పుడు తెలంగాణ రాజకీయాల్లో రెండు దశాబ్దాలుగా తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును నిర్మించుకున్న నాయకుడు కల్వకుంట్ల తారక రామారావు (కెటిఆర్). యాభై సంవత్సరాల జీవిత ప్రయాణాన్ని పూర్తి చేసుకుంటున్న కెటిఆర్‌కు ఈ రోజు జన్మదిన వేడుకతోపాటు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం, ఉద్యమ రాజకీయాలనుంచి అభివృద్ధి రాజకీయాల వైపు సాగిన ప్రయాణంలో కొత్త తరం నాయకత్వం ఎదుగుదలను ప్రోత్సహించిన తీరు ఎంతోమంది కార్యకర్తలు, నాయకుల గుండెల్లో కెటిఆర్ చెరగని ముద్రవేసుకున్నారు. ూశ్రీంశీ =ఘుః - ఫార్మా రంగంపై ట్రంప్ వీరంగం ూాఃజవశీఅంవఎవత్ యాభై సంవత్సరాలు ఒక నాయకుడి జీవితంలో అనుభవం, పరిపక్వతకు కెటిఆర్ రాజకీయ జీవితం నిదర్శంగా నిలస్తోంది. ఇరవై సంవత్సరాల కెటిఆర్ రాజకీయ అనుభవం ఒక పెద్ద బాధ్యత. ఈ ప్రయాణంలో ఎన్నో విజయాలు, సవాళ్లు, విమర్శలు ఉన్నాయి. కానీ, ప్రతి దశలోనూ ప్రజా జీవితంలో చురుకుగా ఉండటం ఆయన ప్రత్యేకత. కాలమే ప్రతి నాయకుడి పనితీరుకు తుది తీర్పు ఇస్తుంది. ఒక నాయకుడి గొప్పతనం ఆయన ఎన్ని సంవత్సరాలు అధికారంలో ఉన్నారన్న దానిలో కాకుండా ఆయన తీసుకున్న నిర్ణయాలు భవిష్యత్ తరాలకు ఎంత ఉపయోగపడతాయన్న దానిలో ఉంటుందన్నదే నగ్నసత్యం. ూశ్రీంశీ =ఘుః - భయం అంచుల్లో కేంద్ర ప్రభుత్వం! ఇరవై సంవత్సరాల రాజకీయ జీవితంలో ఇరవై సంవత్సరాల రాజకీయ జీవితంలో కెటిఆర్ ఒక కార్యకర్తగా, ఉద్యమ నాయకుడిగా, ప్రజాప్రతినిధిగా, మంత్రిగా, పరిపాలకుడిగా, ప్రతిపక్ష నాయకుడిగా కెటిఆర్ అనేక పాత్రలను పోషించారు. ఒక నాయకుడి ఎదుగుదల వెనుక వ్యక్తిగత నిర్ణయాలు, పరిస్థితులు, ప్రజలతో ఏర్పడిన అనుబంధం కీలక పాత్ర పోషిస్తాయి. ఉన్నత విద్యను అభ్యసించి, అంతర్జాతీయ స్థాయిలో అవకాశాలు ఉన్నప్పటికీ ప్రజా జీవితాన్ని ఎంచుకోవడం కెటిఆర్ రాజకీయ ప్రయాణంలో ఒక ముఖ్యమైన మలుపు. సౌకర్యవంతమైన జీవితం కంటే తన ప్రాంతం, తన ప్రజల కోసం పనిచేయాలన్న ఆలోచనతో రాజకీయాల్లోకి రావడం ఆయన ప్రయాణానికి పునాది వేసింది. రాష్ట్ర సాధన ఉద్యమం కోసం యువ నాయకుడిగా కెటిఆర్ ఉద్యమ సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో, ముఖ్యంగా యువతను ఆకర్షించడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. తెలంగాణను అగ్రగామి రాష్ట్రంగా నిలబెట్టాలన్న లక్ష్యంతో తెలంగాణ ఏర్పడిన తర్వాత కెటిఆర్‌కు అసలు పరీక్ష ప్రారంభమైంది. ఒక కొత్త రాష్ట్రం తన సామర్థ్యాన్ని ప్రపంచానికి నిరూపించుకోవాల్సిన అవసరం ఏర్పడింది. ఆ సమయంలో కెటిఆర్‌కు ప్రభుత్వం నుంచి లభించిన మంత్రిత్వ శాఖ బాధ్యతలను కేవలం పరిపాలనా పదవులే కోసమే కాకుండా తెలంగాణ భవిష్యత్‌ను నిర్మించే అవకాశాలుగా మార్చుకున్నారు. ఐటి, పరిశ్రమల రంగంలో తెలంగాణను దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా నిలబెట్టాలన్న లక్ష్యంతో ఆయన పనిచేశారు. ప్రపంచ పెట్టుబడిదారులతో నేరుగా చర్చలు జరపడం, రాష్ట్రంలో వ్యాపార అనుకూల వాతావరణాన్ని సృష్టించడం, యువతకు కొత్త అవకాశాలు కల్పించడం వంటి అంశాల్లో ఆయన ప్రత్యేక శ్రద్ధ చూపారు. ఒకప్పుడు ఉద్యోగాల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన యువతకు తమ రాష్ట్రంలోనే అవకాశాలు కల్పించాలన్న ఆలోచనతో పరిశ్రమల అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చారు. టెక్నాలజీ రంగాన్ని కేవలం ఉద్యోగాల కల్పనకు మాత్రమే కాకుండా ఆవిష్కరణలకు, భవిష్యత్ ఆర్థిక వ్యవస్థకు పునాదిగా కెటిఆర్ రాష్ట్రాన్ని తీర్చిదిద్దడానికి ఆయన కృషి చేశారు. బొద్దింకల ఢీకి తలవంచిన మోడీ కొత్త ఆలోచనలకు ప్రోత్సాహం స్టార్టప్‌లు, యువ పారిశ్రామికవేత్తలు, కొత్త ఆలోచనలకు ప్రోత్సాహం ఇవ్వడం ద్వారా తెలంగాణను ఆవిష్కరణల కేంద్రంగా నిలబెట్టే ప్రయత్నం కెటిఆర్ చేశారు. హైదరాబాద్‌ను ఒక అంతర్జాతీయ నగరంగా అభివృద్ధి చేయాలన్న కృతనిశ్చయంతో నగర అభివృద్ధి అంటే కేవలం పెద్ద భవనాలు నిర్మించడం కాదని, ప్రజలకు మెరుగైన రవాణా, మౌలిక వసతులు, పరిశుభ్రమైన వాతావరణం, మెరుగైన జీవన ప్రమాణాలు అందించడమే నిజమైన అభివృద్ధి అని ఆయన ప్రస్తావించారు. కెటిఆర్ నాయకత్వంలో కనిపించిన మరో ముఖ్యమైన అంశం టెక్నాలజీని ప్రజాసేవలకు అనుసంధానం చేయడం. సోషల్ మీడియాను కేవలం రాజకీయ ప్రచార సాధనంగా కాకుండా ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చే వేదికగా ఉపయోగించడం కొత్త తరహా రాజకీయ సంభాషణకు కెటిఆర్ నాంది పలికారు. ఒక నాయకుడికి వారసత్వం కేవలం కుటుంబ నేపథ్యం ద్వారా రాదని కెటిఆర్ కూడా అనేక విమర్శలను ఎదుర్కొన్నారు. ఆ విమర్శలనే తాను అస్త్రాలుగా మలుచుకొని ప్రజల్లో మమేకమై వారికి కావాల్సిన సౌకర్యాలను కల్పించడానికి తనవంతు కృషి చేశారు. అయితే విమర్శలను ఎదుర్కొంటూ తన వాదనను గణాంకాలు, అభివృద్ధి అంశాల ఆధారంగా వివరించే ప్రయత్నం ఆయన చేశారు. కెటిఆర్‌కు ప్రత్యేకంగా నిలబెట్టే మరో అంశం ప్రవాస తెలంగాణ. ప్రజలతో ఆయనకు ఉన్న అనుబంధం ప్రపంచంలోని వివిధ దేశాల్లో ఉన్న తెలంగాణ ప్రజలు రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని, పెట్టుబడులు, ఆలోచనలు, నైపుణ్యాలతో తమ ప్రాంతానికి తోడ్పడాలని ఆయన ప్రోత్సహించారు. విదేశాల్లో ఉన్న తెలంగాణ సమాజంతో ప్రభుత్వానికి ఒక అనుసంధానాన్ని ఏర్పరచడానికి ప్రయత్నించారు. కెటిఆర్ ప్రయాణం చూపించింది.

## ఫుడ్ డెలివరీ సంస్థలపై హొటల్ యజమానుల ఉద్యమం

చెన్నై : తమిళనాడులోని హొటళ్ల యజమానులు ఆహార డెలివరీ సంస్థలపై తిరుగుబాటు మొదలుపెట్టారు. పెద్ద కంపెనీ డెలివరీ యాప్‌లకు స్వస్తి పలుకుతున్నారు. రాష్ట్రంలో ఇది ఉద్యమంగా మొదలైందని, రానున్న రోజుల్లో రాష్ట్రవ్యాపితమవుతుందని హొటల్ యజమానుల సంఘాలు ప్రకటిస్తున్నాయి. నామక్కల్ జిల్లాలో మొదలైన ఈ విప్లవం ఇప్పుడు కడలూరు జిల్లాకు వ్యాపించింది. మరిన్ని జిల్లాల్లోని హొటల్ యజమానుల సంఘాలు ఈ విషయమై చర్చలు నిర్వహిస్తున్నాయి.

మా మనుగడకు ఇబ్బంది : హొటల్ యాజమాన్యాలు

జొమాటో, స్విగ్గీ లాంటి ఫుడ్ డెలివరీ యాప్‌లు భారీ మొత్తంలో కమిషన్లు తీసుకుంటాయని హొటల్ యజమాన్యాలు ఆరోపిస్తున్నాయి. తమ ప్రమేయం లేకుండా ఏకపక్షంగా డిస్కౌంట్లు ఇస్తూ తమ మనుగడకు ఇబ్బందిగా మారుతున్నారని చెబుతున్నాయి. వారి సొంత చూసుకుంటూ హొటళ్ల సంక్షేమాన్ని పట్టించుకోవడం లేదని, చాలాసార్లు ఫిర్యాదులు చేసినా స్పందన రావడంలేదని వాపోయాయి. పెద్ద డెలివరీ యాప్‌లు 30-35 శాతం కమిషన్లతో పాటు జీఎస్టీలను తమ నుంచి వసూలు చేస్తున్నట్లు ఆవేదన వ్యక్తం చేశాయి. నగరాలతో పోల్చితే ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాల్లో నైపుణ్యమైన వంట మాస్టర్లున్నారని, యజమానులున్నారని సంఘ సభ్యులు చెబుతున్నారు. సాంకేతిక పరిజ్ఞానం లేకపోవడంతో పెద్ద డెలివరీ సంస్థల ఒప్పంద పత్రాల్ని చదవకుండానే సంతకాలు చేసేశారని ఆరోపిస్తున్నారు. ఫలితంగా చాలాచోట్ల హొటళ్లు నష్టాలతో నడుస్తూ తప్పనిసరి పరిస్థితుల్లో ఆ డెలివరీ యాప్‌లను బహిష్కరిస్తున్నట్లు వివరించారు.

జారోజ్ వైపు ఆసక్తి

కడలూరు జిల్లా చిదంబరంవాసి రామ్‌ప్రసాద్ రూపొందించిన 'జారోజ్' యాప్ మీద ఇప్పుడు హొటల్ యజమానుల సంఘాలు ఆసక్తి చూపిస్తున్నాయి. నెలకు పెద్ద రెస్టారెంట్లకు రూ.3 వేలు, చిన్న రెస్టారెంట్లకు, బేకరీలకు రూ.1500, దీనికి అదనంగా జీఎస్టీతో వచ్చిన స్థానిక యాప్‌ను వారు ఎంచుకున్నారు. దీంతో గత కొన్ని నెలలుగా 50 ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాల్లో 5 వేల హొటళ్ల నుంచి 8 లక్షల మందికి సేవలందిస్తోంది.

ఈ ఉద్యమం మొదట కేరళలో మొదలైంది..

హొటల్ యజమాన్యాలు పెద్ద డెలివరీ యాప్‌లను బహిష్కరించడం ఇదేం తొలిసారి కాదు. కేరళలో ఈ ఉద్యమం మొదలైంది. 2021లో భారీ కమిషన్లను వ్యతిరేకిస్తూ కొచ్చిలోని కొన్ని హొటళ్లు సొంతంగా యాప్‌లను రూపొందించుకున్నాయి. తర్వాత కేరళ హొటల్ అండ్ రెస్టారెంట్ అసోసియేషన్ స్వతహాగా 'రీజోరు' పేరుతో డెలివరీ యాప్‌ను తీసుకొచ్చింది.

### ధరలు తగ్గిస్తున్నాం

ధరలు తగ్గిస్తున్నాం అని నామక్కల్‌లో జారోజ్ యాప్ ప్రారంభ కార్యక్రమంలో స్థానిక హొటల్ యజమానుల సంఘాల సభ్యులు వెల్లడించారు. కమిషన్ కింద రూ.2 నుంచి రూ.30 వేలు పెద్ద డెలివరీ యాప్‌లకు చెల్లించేవాళ్లమని తెలిపారు. ఇప్పుడు 90 శాతం ఆదా అయ్యే మార్గాన్ని ఎంచుకున్నాం అని చెప్పారు. ఆహార ధరలు కూడా తగ్గిస్తున్నామన్నారు. ఇది హొటల్ యజమానులకు, వినియోగదారులకు లాభదాయకంగా ఉందని, అందుకే పెద్ద యాప్‌లను బహిష్కరించాం అని హొటల్ యజమానుల సంఘాల సభ్యులు వివరించారు.

### ఈ ఉద్యమం రాష్ట్ర వ్యాప్తమవుతుంది

ఈ ఉద్యమం రెండు జిల్లాలకే ఆగిపోవడంలేదనీ, రాష్ట్రవ్యాప్తంగా చాలా జిల్లాల్లో చర్చలు నడుస్తున్నాయని, త్వరలో కీలక నిర్ణయం వెలువడుతుంది అని అరుళ్ మురుగన్, కార్యదర్శి, నామక్కల్ హొటల్ యజమానుల సంఘం వెల్లడించింది. హొటల్ యజమానులకు, వినియోగదారులకు నష్టం కలిగించే యాప్‌ల చర్యలను తాము వ్యతిరేకిస్తున్నామని వెంకట సుబ్బు, అధ్యక్షులు, కడలూరు జిల్లా హొటల్ యజమానుల సంఘం స్పష్టం చేసింది.

# దేశవ్యాప్తంగా ఎపిలోనే అత్యధిక పెట్రోల్ ధర ..!

**అమరావతి :**

దేశంలోని పలు రాష్ట్రాల్లో సోమవారంనాటి పెట్రోల్ ధరలను పరిశీలిస్తే ఆంధ్రప్రదేశ్‌లో లీటరు పెట్రోల్ రూ.109.46 గా నమోదైంది. ఇది దేశంలోనే అత్యధిక ధర కావడం గమనార్హం. కేంద్ర ప్రభుత్వం క్రూడాయిల్ కొనుగోళ్లు ఒకే విధంగా ఉన్నప్పటికీ రాష్ట్రాలవారీగా వీటి ధరల్లో ఇంత వ్యత్యాసం ఉండటంపై సర్వత్రా చర్చ జరుగుతోంది. ఈ అధిక ధరలకు ప్రధాన కారణాలుగా ఉన్న పెట్రోల్, డీజిల్ పై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విధిస్తున్న పన్నుల స్వరూపం..!

## రాష్ట్రాల వారీగా ధరల్లో వ్యత్యాసానికి కారణాలు

ముడి చమురు కొనుగోలు ధర అంతర్జాతీయ మార్కెట్ పై, డాలర్‌తో రూపాయి మారకం విలువపై ఆధారపడి ఉన్నప్పటికీ తుది వినియోగదారునికి చేరే పెట్రోల్ ధర రాష్ట్రాలవారీగా గణనీయంగా మారుతోంది. పెట్రోల్, డీజిల్‌ను వస్తు, సేవల పన్ను (జిఎస్‌టి) పరిధి నుంచి మినహాయించారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వాలు తమ ఆదాయాన్ని పెంచుకోవడానికి ఇంధనంపై విలువ ఆధారిత పన్ను (వ్యాట్)ను విధిస్తున్నాయి. ఈ వ్యాట్ ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధంగా ఉంటుంది. ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాలు అధిక వ్యాట్ విధించడం వల్ల ఇక్కడ పెట్రోల్ ధర దేశంలోనే అత్యధికంగా ఉంది. తెలంగాణ, కేరళ, మధ్యప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో కూడా వ్యాట్ అధికంగా ఉండటం వల్ల పెట్రోల్ ధరలు భగ్గుమంటున్నాయి.

## కేంద్ర ప్రభుత్వం ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించినా

కేంద్ర ప్రభుత్వం గతంలో పెట్రోల్, డీజిల్ పై ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించినప్పటికీ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వంటి కొన్ని రాష్ట్రాలు తమ రాష్ట్ర వ్యాట్‌ను తగ్గించలేదు. దీని ఫలితంగా కేంద్రం ఇచ్చిన తగ్గింపు ప్రయోజనం వాహనదారులకు పూర్తి స్థాయిలో అందడం లేదు. చమురు రిఫైనరీల నుంచి పెట్రోల్, డీజిల్ రవాణా చేసే దూరాన్ని బట్టి ఖర్చులు కూడా ధరను ప్రభావితం చేస్తాయి. అయినప్పటికీ ప్రధాన వ్యత్యాసానికి కారణం రాష్ట్రాల పన్ను విధానాలేనని తెలుస్తుంది. డీలర్ల కమిషన్ కూడా తుది ధరలో భాగమే. ఇది రిఫైనరీల నుంచి డీలర్లకు ఇంధనాన్ని సరఫరా చేసినందుకుగాను చమురు కంపెనీలు చెల్లిస్తాయి.

## పన్నుల స్వరూపం

పెట్రోల్ తుది ధరలో దాదాపు 50 శాతం నుంచి 60 శాతం వరకు పన్నుల రూపంలోనే ఉంటుంది. ఇందులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పన్నులు ఉంటాయి.

కేంద్ర ప్రభుత్వం విధించే పన్నులు

కేంద్ర ప్రభుత్వం లీటరు పెట్రోల్ పై ఒక నిర్ణీత మొత్తం (ఫిక్స్‌డ్ అమౌంట్) లో ఎక్సైజ్ సుంకాన్ని విధిస్తుంది. ఈ మొత్తాన్ని కేంద్రం తన ఖజానాకు జమ చేసుకుంటుంది. సెస్, స్పెషల్ అడిషనల్ ఎక్సైజ్ డ్యూటీ పేరుతో కూడా కేంద్రం పన్నులను విధిస్తుంది. వీటిలో చాలా వరకు రాష్ట్రాలతో పంచుకోకుండా కేంద్రమే తీసుకుంటోంది.

రాష్ట్ర ప్రభుత్వం విధించే పన్నులు

రాష్ట్ర ప్రభుత్వాలు పెట్రోల్ పై విలువ ఆధారిత పన్ను (వ్యాట్) ను విధిస్తున్నాయి. ముఖ్యంగా ఇది డీలర్లకు అమ్మే ధర, కేంద్రం విధించే ఎక్సైజ్ సుంకం, డీలర్ కమిషన్‌తో సహా మొత్తం ధరపై విధిస్తారు. దీని కారణంగా ఇంధనం బేస్ ధర పెరిగితే, రాష్ట్ర ప్రభుత్వం ఆదాయం కూడా పెరుగుతుంది.



RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

**బిజినెస్..**

## ఇండియా, చైనా మధ్య ఇండిగో డైరెక్ట్ విమానాలు

### నవంబర్ 10 నుంచి ప్రారంభం

**న్యూఢిల్లీ :**




ఇండియా, చైనా మధ్య డైరెక్ట్ విమాన సేవలను ప్రారంభించనున్నట్లు ఇండిగో వెల్లడించింది. నవంబర్ 10 నుంచి ఢిల్లీ, గ్వాంగ్‌జౌ మధ్య రోజువారి విమాన సేవలను అందుబాటులోకి తెస్తోన్నట్లు పేర్కొంది. ఇందుకోసం ఎయిర్‌బస్ ఎ320 విమానాలను ఉపయోగించనున్నట్లు వెల్లడించింది. కరోనా, ఆ తర్వాత డోక్లామ్ ఆందోళనల సమయంలో ఇరు దేశాల మధ్య డైరెక్ట్ విమానయాన సేవలు పూర్తిగా నిలిచిపోయిన విషయం తెలిసిందే. ఇటీవల ప్రధాని మోడీ చైనా పర్యాటన తర్వాత ఇరు దేశాల విదేశాంగ మంత్రిత్వ శాఖలు విమాన సేవల పునరుద్ధరణకు సానుకూల నిర్ణయాన్ని తీసుకున్నాయి.

## రూ.999తో జావాయెజ్డీ ప్రీ బుకింగ్

ముంబయి : ప్రీమియం బైకుల తయారీ కంపెనీ జావా యెజ్డీ మోటార్ సైకిల్స్ ప్రస్తుత పండగ సీజన్‌లో రూ.999తోనే తమ మోటార్ సైకిళ్లను ప్రీబుకింగ్ చేసుకోవచ్చని పేర్కొంది. జావా లేదా యెజ్డీ మోటార్ సైకిల్‌ను తమ వెబ్‌సైట్‌లో ముందస్తు బుకింగ్ చేసుకోవచ్చని తెలిపింది. 350 సిసి లోపు ఎనిమిది పెర్ఫార్మెన్స్ క్లాసిక్ మోటార్ సైకిల్స్‌పై జిఎస్‌టిని తగ్గించినట్లు జావా యెజ్డీ మోటార్ సైకిల్స్ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ శరద్ అగర్వాల్ తెలిపారు. జిఎస్‌టి సవరణ తర్వాత తమ బైకుల ధరలు రూ.1.5 లక్షల నుంచి ప్రారంభవుతున్నాయన్నారు. వీటిపై నాలుగు సంవత్సరాలు లేదా 50వేల కిలోమీటర్ల వరకు వారంటీని అందిస్తున్నామన్నారు.

# మాయ మాటలు చెబుతూ..మహిళా మెడలోంచి చైన్ ఎత్తుకెళ్లిన దొంగ అరెస్ట్

### 9 తులాల బంగారం,బైకు స్వాధీనం

### వివరాలు వెల్లడించిన అడిషనల్ ఎస్పీ రమేష్



**మిర్యాలగూడ, అన్వేషనేత్రం:**

అత్యధిక సాంకేతిక పరిజ్ఞానంతో చైన్ స్నాకింగ్ దొంగను పట్టుకున్న మిర్యాలగూడ పోలీసులు.శనివారం 1 టౌన్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో అడిషనల్ ఎస్పీ జి.రమేష్ వెల్లడించిన వివరాల ప్రకారం నిందితుడు షేక్ నాగుల్ మీరా (27) నారాయణపూర్ గ్రామం పల్నాడు జిల్లా కు చెందిన వ్యక్తి మిర్యాలగూడ పట్టణంలో జూలై 12వ తారీకు తెల్లవారుజామున 1 టౌన్ పోలీసు స్టేషన్ పరిధి హౌసింగ్ బోర్డ్ పివిఆర్ గార్డెన్స్ వెనుక గృహంలో ఉన్న మహిళను అడ్రస్ అడుగుతూ మెడలోని పుస్తెలతాడు బలవంతంగా లాక్కొని పరారైన నిందితుడు.సమాచారం మేరకు 1టౌన్ సిఐ ఎం.నాగభూషణరావు ఎఫ్ఐఆర్ నమోదు చేసి ఉన్నత అధికారులకు సమాచారం అందించాడు.జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ డిఎస్పి పర్యవేక్షణలో 1టౌన్ పోలీసులు రెండు ప్రత్యేక బృందాలు ఏర్పడి సీసీ కెమెరాల ఆధారంగా అతి తక్కువ సమయంలోనే ఆంధ్ర రాష్ట్రానికి చెందిన వ్యక్తి గా గుర్తించారు.జూలై 25 తారీఖున మధ్యాహ్నం సదరు వ్యక్తి హనుమాన్ పేట ఫ్లైఓవర్ దగ్గర మరొక దొంగతనం చేస్తున్నగా పోలీసులు పట్టుకోవడం జరిగింది. నిందితుడి నుండి బంగారపు పుస్తెలతాడు ( 2), యాక్టీవ్ బైక్, సెల్ ఫోన్ స్వాధీనం. నిందితునిపై గతంలో ఏపీ,తెలంగాణ కర్ణాటక తమిళనాడు రాష్ట్రాలలో చోరీలు, చైన్ స్నాకింగ్ పలు సెక్షన్ల పై కేసులు నమోదు. నిందితుడు పలుమార్లు జైలుకు వెళ్లి రావడం అదే పనిగా దొంగతనాలు చేయడం. మిర్యాలగూడ వన్ టౌన్ పోలీసులు శనివారం నిందితుని అరెస్ట్ చేసి రిమాండ్ తరలించారు.కేసును చాకచకంగా వ్యవహరించి ప్రతిభ కనబరిచిన ఎం.నాగభూషణరావు సీఐ, ప్రవీణ్ కుమార్ ఎస్సై, వెంకటేశ్వర్లు,హెడ్ కానిస్టేబుల్ రాజారామ్ శ్రీను వెంకటేశ్వర్లు హుస్సేన్ వీరబాబు నరసింహ ప్రసాద్ లను అడిషనల్ ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట.. జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జులై :25 (అన్వేషనేత్రం ):**

ప్రభుత్వ పాఠశాలలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తున్నాయని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,లో కోహెన్స్ సీఎస్ఆర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డిజిటల్ కంప్యూటర్ ల్యాబ్‌ను









ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు డిజిటల్ విద్య, నైపుణ్యాభివృద్ధి కూడా ఎంతో అవసరమని అన్నారు. భవిష్యత్తులో పోటీ ప్రపంచానికి తగిన విధంగా విద్యార్థులను తీర్చిదిద్దేందుకు జిల్లా యంత్రాంగం, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు సమిష్టిగా కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల అంకితభావం వల్ల ఈ విద్యా సంవత్సరంలో ఒక్క ఈ పాఠశాలలోనే 120 మంది కొత్త విద్యార్థులు చేరగా, జిల్లా వ్యాప్తంగా సుమారు 10 వేల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరారని తెలిపారు. త్వరలో ప్రభుత్వ పాఠశాలల్లో బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని కూడా అమలు చేయనున్నట్లు వెల్లడించారు.విద్యార్థులు పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని, బయట ఆహారం తినకుండా ఇంటి భోజనం లేదా పాఠశాలలో అందించే పోషకాహారాన్ని తీసుకోవాలని సూచించారు. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకుంటేనే ఆరోగ్యంగా ఉండటంతో పాటు చదువులోనూ రాణించగలరని అన్నారు.ఈ సందర్భంగా విద్యాశాఖ నిధుల నుంచి పాఠశాల అభివృద్ధికి రూ.10 లక్షలు కేటాయిస్తున్నట్లు కలెక్టర్ ప్రకటించారు. ఈ సందర్భంగా కోహెన్స్ సి ఎస్ ఆర్ ఆధ్వర్యంలో కుడ కుడ జడ్పీ హైస్కూల్, చివ్వేంల సోషల్ వెల్ఫేర్ పాఠశాల, పెన్పహాడ్ జెడ్పిహెచ్ఎస్, ఆత్మకూరు ఎస్ జెడ్పిహెచ్ఎస్, ఎడ్లపల్లి జెడ్పిహెచ్ఎస్ తదితర పాఠశాలలకు 50 లక్షల వ్యాయంతో కంప్యూటర్ ల్యాబ్ లను అందించారు.ఈ కార్యక్రమంలో డీఈవో అశోక్, తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెలుగు వెంకన్న, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గోలి పద్మ,ఎంఈవో శేషగాని శ్రీనివాస్, కోహెన్స్ ప్రతినిధులు వెంకటరమణ, దుస్సా సైదులు, వలి, రామకృష్ణ, ఉపాధ్యాయులు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# 32 వ వార్డు లో సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

### ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి , మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది





**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జులై: 25 (అన్వేషనేత్రం,):**

సూర్యాపేట పట్టణంలోని 32వ వార్డులో నూతనంగా సిసి రోడ్డు నిర్మాణానికి శంఖుస్థాన చేసిన ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్ఈ సందర్భంగా సర్వోత్తమ్ రెడ్డి మాట్లాడుతూ మున్సిపాలిటీలోని ప్రతి వార్డులో సమస్యలను పరిష్కరించి, అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో 32వ వార్డు కౌన్సిలర్ కుంభం రాజేందర్, జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ రహీం, చివ్వేంల మండల పార్టీ అధ్యక్షుడు ధారవత్ వీరన్న నాయక్, మున్సిపల్ కౌన్సిలర్లు కొండపల్లి దిలీప్ రెడ్డి, షేక్ జహీర్, జిల్లా కాంగ్రెస్ నాయకులు నాగేల్లి అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కోదాడలో దశదిన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు..

సూర్యాపేట జిల్లా కోదాడలో తమ సమీప బంధువు శ్రీ గోపి గారి తల్లి దశదిన కార్యక్రమంలో



పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి మామిడాల యశస్విని రెడ్డి గారు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా దివంగతురాలి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం గోపి గారు మరియు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. దివంగత ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ఈ కష్టకాలంలో మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థించారు.

# ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా మన విద్యా వ్యవస్థను పునర్నిర్మించే దిశగా ఒక గొప్ప ముందడుగు.

దేశవ్యాప్తంగా ఉన్న విద్యార్థులారా, చాలా బాగా చేశారు! మీ అందరి పట్ల మేము గర్విస్తున్నాము.



ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని, మరియు తమ భవిష్యత్తును కాపాడుకోవడానికి వీధుల్లోకి వచ్చి దృఢంగా నిలబడిన ప్రతి యువతకు, విద్యార్థికి అనేక అభినందనలు.రెండు డిమాండ్లు మిగిలి ఉన్నాయి: విద్యార్థులను, భారతదేశ భవిష్యత్తును గౌరవిస్తూ ప్రధానమంత్రి క్షమాపణ చెప్పాలి, మరియు విద్యార్థులపై హింసకు పాల్పడిన వారిపై చర్య తీసుకోవాలి.రైతులు, కార్మికులు, పేదలు, మరియు ఈ ప్రభుత్వం చేత అణచివేయబడి, అణగదొక్కబడిన ప్రతి ఒక్కరి వంటి సమాజంలోని ఇతర వర్గాల గౌరవం కోసం రాజ్యాంగబద్ధంగా నిలబడటంలోనే నిజమైన ధైర్యం ఉంది.ఈ ప్రభుత్వాన్ని తొలగించాల్సిన సమయం ఆసన్నమైంది.

భయపడకండి!శ్రీ రాహుల్ గాంధీ జై హింద్ జై కాంగ్రెస్

జై సమీదాన్

# మమ్మల్ని బొద్దింకలని పిలిచినందుకు సీజేఐ సూర్యకాంత్కు ధన్యవాదాలు: అభిజీత్ దీప్కే



కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసిన తర్వాత సీజేఐ జస్టిస్ సూర్యకాంత్కు కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దిప్కే ధన్యవాదాలు తెలిపారు. “ఆయన గనుక మనల్ని బొద్దింకలు అని పిలవకపోయి ఉంటే ఈ ఉద్యమం మొదలయ్యేదే కాదు,” అని దిప్కే అన్నారు. అయితే, తన “కాక్రోచ్” వ్యాఖ్యలు నకిలీ లా డిగ్రీలు ఉన్నవారిని ఉద్దేశించినవే కానీ, భారతదేశ యువతను ఉద్దేశించినవి కావు అని సీజేఐ ఇటీవల స్పష్టం చేశారు..!!

# నిజం గెలిచింది, శ్రీ రాముని ఆశీస్సులతో పోరాటం ఫలించింది...

తెలంగాణ ప్రదేశ్ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చింతల నిర్మల గోవర్ధన్ రెడ్డి...

ఎంత నీచానికి దిగజారి మాట్లాడాలో,అంత నిచానికి దిగజారారు,దేశద్రోహం, హిందూద్రోహం అంటూ ఎంత దుష్ప్రచారం చేయాలో అంత చేశారు,అసత్యాలు కట్టుకథలు అన్ని అల్లారు,ఆఖరికి ఏమైందని తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చింతల నిర్మల గోవర్ధన్ రెడ్డి అన్నారు..???ఇది నిజాయితీ కలిగిన ఉద్యమం అని భారత బిజెపి ప్రభుత్వం స్వయంగా ఒప్పుకొని మంత్రి రాజీనామా చేయాల్సి వచ్చిందని,ధర్మబద్ధంగా జరిగే ఏ పోరాటానికి అయిన,ఎన్ని శక్తులు అడ్డుపడిన,ధైర్యంగా నిజాయితీగా ముందుకు సాగితే,సత్యం విజయం సాధిస్తుందని చరిత్ర చెప్తూనే ఉంది..దేశ యువత ధర్మ పోరాటం ముందు,లంకలో పుట్టిన రాక్షసుల లాంటి మీ అధర్మ కుటిల నీచ కుయుక్తులు తలవంచక తప్పలేదని నిర్మల రెడ్డి ప్రకటనలో తెలిపారు...

సత్యమేవ జయతే..

బిజై హింద్...బిజై కాంగ్రెస్

# నేరేడుచర్ల పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి

**నేరేడుచర్ల, జులై 25 అన్వేషనేత్రం**



కోదాడ డివిజన్ డిఎస్పీ. ఆర్. శ్రీనివాసరెడ్డి శనివారం నేరేడుచర్ల పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేశారు. స్టేషన్ కు వచ్చిన ఫిర్యాదులను,సీసీ కెమెరాల పనితీరును ఎస్సై సిహెచ్ గోపాల్ రెడ్డి ని అడిగి తెలుసుకున్నారు. శాంతి భద్రతలు, సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల సరఫరా వంటి విషయాలపై పోలీస్ సిబ్బందికి తగు సూచనలు చేశారు.










# ఎఫ్‌సీఐ నల్గొండ కార్యాలయంలో ఏజీఎం (నాణ్యత నియంత్రణ)ల సేవలకు గుర్తింపుగా ఇన్‌కంబెన్సీ బోర్డు ఏర్పాటు





**నల్గొండ, జూలై 25 (అన్వేషణేత్రం ప్రతినిధి):**

భారత ఆహార సంస్థ (ఎఫ్‌సీఐ) నల్గొండ డివిజనల్ కార్యాలయంలో అసిస్టెంట్ జనరల్ మేనేజర్ (నాణ్యత నియంత్రణ)గా పనిచేసిన అధికారుల సేవలను గుర్తు చేసుకునేందుకు ఏర్పాటు చేసిన ఇన్‌కంబెన్సీ బోర్డును శనివారం ఆవిష్కరించారు. సంస్థ డివిజనల్ మేనేజర్ సువీన్ కుమార్, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ (నాణ్యత నియంత్రణ) డా. రాఘవేంద్ర సింగ్ సంయుక్తంగా ఈ బోర్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా డివిజనల్ మేనేజర్ సువీన్ కుమార్ మాట్లాడుతూ నల్గొండ కార్యాలయంలో ఏజీఎం (నాణ్యత నియంత్రణ)ల కోసం ఏర్పాటు చేసిన తొలి ఇన్‌కంబెన్సీ బోర్డు ఇదేనని తెలిపారు. ఈ పదవిని నిర్వహించిన పలువురు అధికారులు తమ నిబద్ధతతో జిల్లా ఖ్యాతిని పెంచారని పేర్కొన్నారు. నాణ్యత నియంత్రణ వ్యవస్థను పటిష్టం చేయడంలో, ప్రజా పంపిణీ వ్యవస్థ సమర్థవంతమైన నిర్వహణలో వారు అందించిన సేవలు ప్రశంసనీయమన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న సంస్థ సీనియర్ అధికారులు ప్రకాశ్, సజిత్ కుమార్, కలైసెల్వి తదితరులు డా. రాఘవేంద్ర సింగ్‌ను అభినందించారు. గతంలో ఏజీఎం (నాణ్యత నియంత్రణ) బాధ్యతలు నిర్వహించిన అధికారుల సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో సాంకేతిక ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి ఫరీద్, సంస్థ ఉద్యోగులు దిలీప్, సతీష్ రెడ్డి, గోపయ్య, రంజిత్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.





ఈరోజు నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని,నిడమనూరు మండలంలో,రాజన్న గూడెం గ్రామం నందు వెనిగండ్ల్ల రావీ+ఈ్ 3 కోట్ల రూపాయల నిధులతో (నిడమనూరు నుండి రాజన్న గూడెం వరకు) బీటీ రోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమంలో గ్రామ ప్రజల, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,అభిమానులు గ్రామ వార్డ్ మెంబర్లు,గ్రామ ఉప సర్పంచ్,గ్రామ సర్పంచ్,గ్రామశాఖ అధ్యక్షుడు,ప్రజాప్రతినిధులు,మాజీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు



మరియు మండల నాయకులతో పాటు కలిసి హాజరై "నిడమనూరు నుండి రాజన్న గూడెం వరకు గల బీటీ రోడ్డుని"ప్రారంభించిన స్థానిక శాసనసభ్యులు గౌరవ శ్రీ కుందూరు జయవీర్ రెడ్డి గారు

# చేనేత కార్మికుల అభ్యున్నతికి సహకార సంఘాలు మరింత బలోపేతం కావాలి: మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

**నల్లగొండ, జులై 25 (అన్వేషణేత్రం ప్రతినిధి):**

నల్లగొండలోని చర్లపల్లి చేనేత సహకార సంఘం లిమిటెడ్ నూతన పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నూతన పాలకవర్గ సభ్యులను అభినందించారు. ఇటీవల జరిగిన చర్లపల్లి చేనేత సహకార సంఘం ఎన్నికల్లో ముషం రవి వర్గం ఘన విజయం






సాధించగా, ఆదివారం నూతన పాలకవర్గ సభ్యులు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. సంఘం అధ్యక్షుడిగా ముషం రవి (తండ్రి: సాంబయ్య) బాధ్యతలు స్వీకరించారు. పాలకవర్గ సభ్యులుగా గంజి రమేష్ (తండ్రి: బక్కయ్య), గంజి రమేష్ (తండ్రి: ఈశ్వరయ్య), రాపోలు గణేష్ (తండ్రి: రంగయ్య శ్రీశైలం), చిట్టిప్రోలు రమేష్ (తండ్రి: పుల్లయ్య), కటకం వెంకటేశ్వర్లు, రాపోలు శేషమ్మ, గంజి వెంకమ్మ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ నూతనంగా బాధ్యతలు చేపట్టిన పాలకవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. చేనేత కళ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని, చేనేత కార్మికులు తమ శ్రమతో నేసే అద్భుతమైన వస్త్రాలు రాష్ట్రానికి దేశ, అంతర్జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు తీసుకువస్తున్నాయని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికుల సంక్షేమానికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని మంత్రి హామీ ఇచ్చారు. చేనేత కార్మికులకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ఆర్థిక సహాయం, ఇతర ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. చేనేత రంగ అభివృద్ధిలో సహకార సంఘాల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్న మంత్రి, సంఘాలు బలోపేతం కావడం ద్వారా కార్మికులకు మరిన్ని ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు. చేనేత ఉత్పత్తులకు మార్కెట్ సదుపాయాలు పెంచడం, కార్మికుల జీవన ప్రమాణాలు మెరుగుపరచడం, యువతను చేనేత రంగం వైపు ఆకర్షించేలా ప్రభుత్వం సహకరిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా చర్లపల్లి చేనేత సహకార సంఘం అధ్యక్షుడు ముషం రవి మాట్లాడుతూ సంఘ సభ్యులతో పాటు చేనేత కార్మికులకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు, ఇతర ప్రయోజనాలు సకాలంలో అందేలా తన వంతు కృషి చేస్తానని తెలిపారు. సంఘ అభివృద్ధి కోసం పాలకవర్గ సభ్యులతో కలిసి సమష్టిగా పనిచేస్తానన్నారు. కార్యక్రమంలో రాపోలు శ్రీనివాసులు, రాపోలు శంకర్, వేణుబాబు, గుర్రం నరేందర్, గంజి రమేష్ (చుక్కయ్య), గంజి పాండరి, సీహెచ్ కిరణ్, రాజు తదితరులు పాల్గొన్నారు. పలువురు సంఘ సభ్యులు, అభిమానులు నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. చర్లపల్లి చేనేత సహకార సంఘం నూతన పాలకవర్గం సమష్టి కృషితో మరింత అభివృద్ధి సాధించి చేనేత కార్మికుల సంక్షేమానికి ఆదర్శంగా నిలవాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆకాంక్షించారు.

## ఇది విద్యార్థి, యువత విజయం: పిడమర్తి రవి

నీటి పరీక్ష లీక్ పై జరిగిన ఉద్యమానికి తలవంచిన కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి విద్యార్థుల





డిమాండ్లను పరిష్కారం చేసి ప్రధాన డిమాండ్ అయినటువంటి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం. ఇది విద్యార్థుల విజయమే యువత ఇదేవిధంగా కొట్లాడి వచ్చే ఎన్నికల్లో మోడీ దింపడానికి మిగతా ప్రజాస్వామ్య వాదులను కలుపుకొని మోడీని దింపాలని. తెలంగాణ ప్రజానీకానికి విజ్ఞప్తి చేయుచున్న అని అన్నారు. ఈరోజు విద్యార్థుల విజయానికి గుర్తుగా హిమాయత్ నగర్ లో కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన మిఠాయిల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవి హాజరయ్యారు. అందరు స్వీట్లు పంచుకొని ఆనందం వ్యక్తం చేశారు. రేపు ప్రజాస్వామ్య బద్ధంగా జరిగే ఏ కార్యక్రమంలో ఐన కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ టీపీసీసీ సెక్రెటరీ వక్కలగడ్డ సోమచంద్రశేఖర్, రాష్ట్ర కార్యదర్శి చామకూర శ్రీధర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి రహీం,దూఖీ రాష్ట్ర అధ్యక్షులు బోరెల్లి సురేష్ ,దేవరకొండ నరేష్ మీసాలను మహేష్ జోగు గణేష్ పాల్గొన్నారు.

## నల్లగొండ జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ అధికారిగా కమలాకర్ రెడ్డి బాధ్యతల స్వీకరణ

నల్లగొండ, జులై 25 (అన్వేషణేత్రం ప్రతినిధి): నల్లగొండ జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ అధికారిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కమలాకర్ రెడ్డి గారిని ఏటిడిఓ శ్రీనివాస్ గారు, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సక్రు నాయక్ రమావత్ గారు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కమలాకర్ రెడ్డి గారిని ఘనంగా సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడంలో నూతన అధికారి కమలాకర్ రెడ్డి గారు కీలక పాత్ర పోషిస్తారని సక్రు నాయక్ గారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సక్రు నాయక్ రమావత్ మాట్లాడుతూ, గిరిజనుల అభ్యున్నతికి కట్టుబడి పనిచేసే అధికారులు రావడం ఎంతో ఆనందకరమని, కమలాకర్ రెడ్డి గారి నాయకత్వంలో గిరిజన అభివృద్ధి శాఖ మరింత సమర్థవంతంగా ముందుకు సాగుతుందని విశ్వసిస్తున్నామని తెలిపారు. గిరిజనుల సంక్షేమం కోసం చేపట్టే ప్రతి కార్యక్రమానికి లంబాడి హక్కుల పోరాట సమితి తరఫున పూర్తి సహకారం అందిస్తామని పేర్కొన్నారు. నూతన అధికారికి ప్రజల సహకారం, మద్దతు లభించి జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ మరింత ప్రగతి సాధించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, అధికారులు పాల్గొని కమలాకర్ రెడ్డి గారికి శుభాకాంక్షలు తెలిపారు.



# నల్గొండను సూపర్ సిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యం...రూ.65 కోట్ల మర్రిగూడ ఫ్లైఓవర్‌ను ప్రారంభించిన: మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

**నల్లగొండ, జులై 25 ( అన్వేషణేత్రం ప్రతినిధి)**

: నల్గొండ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి సూపర్ సిటీగా తీర్చిదిద్దడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రహదారులు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. జిల్లా కేంద్రంలోని మర్రిగూడ జంక్షన్ వద్ద రూ.65 కోట్ల వ్యయంతో నిర్మించిన పైవంతెనను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో మంత్రి మాట్లాడుతూ, మర్రిగూడ పైవంతెన పరిసరాలను హైదరాబాద్ తరహాలో చిత్రకళ, గోడచిత్రాలు, ప్రముఖుల చిత్రాలతో ఆకర్షణీయంగా అభివృద్ధి చేసినట్లు చెప్పారు. ప్రజలకు సులభంగా గుర్తించేలా దిశా నిర్దేశక ఫలకాలు, పేరుపలకలు ఏర్పాటు చేయాలని రహదారులు--భవనాల శాఖ అధికారులను ఆదేశించారు. పైవంతెన నిర్మాణంతో రోడ్డు ప్రమాదాలు తగ్గడంతో పాటు ట్రాఫిక్ రద్దీ, కాలుష్య సమస్యలు కూడా తగ్గుతాయని మంత్రి పేర్కొన్నారు. నగర అభివృద్ధిలో భాగంగా ఇప్పటికే రూ.750 కోట్లతో బాహ్య వలయ రహదారికి ఆమోదం లభించిందని గుర్తుచేశారు. చర్లపల్లి, మర్రిగూడెం సహా పరిసర గ్రామాల్లో మట్టి రహదారులు లేకుండా అన్ని చోట్ల సిమెంట్ కాంక్రీట్ రహదారులు, మురుగు కాలువల నిర్మాణానికి రూ.300 కోట్ల ప్రతిపాదనలు ముఖ్యమంత్రికి పంపినట్లు వెల్లడించారు. రైల్వే మార్గం వద్ద మరో పైవంతెన






కూడా నిర్మించనున్నట్లు తెలిపారు. రహదారి నిర్మాణాల కోసం భూములు కోల్పోయిన రైతులకు గతంలో ఎన్నడూ లేని స్థాయిలో ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించిందని మంత్రి చెప్పారు. పట్టణ తాగునీటి పథకానికి ఇటీవల ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారని, మరో రూ.290 కోట్ల నిధుల కోసం కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని, నెల రోజుల్లో ఆమోదం లభిస్తుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. నల్గొండ నియోజకవర్గంలో ద్విమార్గ రహదారుల నిర్మాణంతో పాటు అన్ని గ్రామాలను అభివృద్ధి చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. బ్రాహ్మణవెల్లెముల వద్ద చిన్న ట్యాంక్‌బండ్ అభివృద్ధి, బక్కతాయికుంట ఎగువ భాగంలో రూ.7 కోట్లతో చెరువు అభివృద్ధి పనులు, పట్టణ అవసరాలకు అనుగుణంగా అదనపు విద్యుత్ ఉపకేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. నల్గొండ అభివృద్ధికి అవసరమైనన్ని నిధులు విడుదల





చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రధాన రహదారులను ద్విమార్గాలుగా విస్తరిస్తున్నామని మంత్రి వివరించారు. గతంలో మండల కేంద్రాలను జిల్లా కేంద్రాలతో కలిపే విశాల రహదారులు లేకపోయాయని, ప్రస్తుతం ఆ లోటును భర్తీ చేస్తున్నామని చెప్పారు. నల్గొండ--దేవరకొండ నాలుగు వరుసల రహదారి నిర్మాణానికి ఇప్పటికే ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారని గుర్తుచేశారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఇదే తరహా పనులు చేపట్టి రహదారులు--భవనాల శాఖను ఆదర్శంగా తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు. అభివృద్ధితో పాటు విద్య, వైద్య రంగాల్లో నిరుపేదలకు ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా సహాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నానని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్‌రెడ్డి, డిప్యూటీ మేయర్ అమీర్ అలీ, కార్పొరేటర్ పెరిక స్వాతి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ గుమ్మల మోహన్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జుకూరి రమేష్, అదనపు కలెక్టర్లు జె. శ్రీనివాస్, ప్రేమ్‌కరణ్‌రెడ్డి, ఆర్డీవో వై. అశోక్‌రెడ్డి, రహదారులు--భవనాల శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




మోదీ ప్రభుత్వం విద్యా వ్యవస్థను దిగజార్చడమే కాకుండా
బాధ్యతారాహిత్యంగా నడుచుకోవడం, నిజాలను ఒప్పుకోకుండా
.భ్రమల్లో బ్రతకడం మరియు తీవ్రమైన నిర్లక్ష్యాన్ని
అలవాటుగా మార్చుకుంది
విద్యార్థులు మోదీ ప్రభుత్వ
నిజస్వరూపాన్ని గ్రహించారు.
విద్యార్థులకు అండగా నిలబడి,వారి భవిష్యత్తును కాపాడటం మన నైతిక,
రాజకీయ మరియు రాజ్యాంగబద్ధమైన బాధ్యత.".
మీ
శ్రీమతి చింతల నిర్మల గోవర్ధన్ రెడ్డి గారు.
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మహిళ వైస్ ప్రెసిడెంట్

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో 24 గంటలు వైద్య సౌకర్యం కల్పించాలి...

## నాగారం పి.హెచ్. సి లో ఖాళీగా ఉన్న ల్యాబ్ టెక్నీషియన్, అటెండర్ పోస్టులను భర్తీ చేయాలి..

## సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి...





నాగారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 24 గంటలు వైద్య సౌకర్యం కల్పించే విధంగా అప్ గ్రేడ్ చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి అన్నారు. ఈరోజు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నాగారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సౌకర్యాలు సిబ్బంది సమస్యలపై సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల ప్రజలకు అనుగుణంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అప్ గ్రేడ్ చేసి అన్ని రకాల వైద్య సేవలు అందించాలని అన్నారు. ప్రస్తుతం ఉన్న పీ హెచ్ సి లో 12 గంటల వైద్య సేవలను 24 గంటలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ల్యాబ్ టెక్నీషియన్ పోస్టు ఖాళీగా ఉండడంతో తిరుమలగిరి పి.హెచ్.సి నుండి వారానికి ఒకసారి డిప్యూటేషన్ మీద వచ్చి పేషెంట్లకు రక్త పరీక్షలు చేయడంతో పేషెంట్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. నర్సింగ్ ఆఫీసర్ ల్యాబ్ టెక్నీషియన్ గా అదనపు బాధ్యతలు చూస్తున్నారని తెలిపారు. గత సంవత్సర క్రితం అటెండర్ రిటైర్మెంట్ కావడంతో ప్రస్తుతం ఆ పోస్టు ఖాళీగా ఉందని అన్నారు. పేరుకు ఆపరేషన్ థియేటర్, ప్రసూతి గది ఉన్న వాటికి అనుగుణంగా సిబ్బంది, సౌకర్యాలు లేవని అన్నారు. 24 గంటలు వైద్య సేవలు అందించడం కోసం తగిన సిబ్బందిని నియమించాలని అన్నారు. హాస్పిటల్ కి వచ్చే రోగులకు పనిచేసే సిబ్బందికి టాయిలెట్ సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పిహెచ్ సి లో పనిచేసే సూపర్వైజర్లు సిబ్బంది మరియు సబ్ సెంటర్లో పనిచేసే వైద్య సిబ్బందితో సమావేశాలు నిర్వహించడం కోసం మీటింగ్ హల్ ఏర్పాటు చేయాలని తెలిపారు. రోగుల వివరాలు మందుల వివరాలు ఇతర సమాచారాన్ని కంప్యూటరీకరణ చేయడం కోసం డేటా ఎంట్రీ ఆపరేటర్ పోస్టు ఖాళీగా ఉండడంతో అక్కడ ఉన్నటువంటి సిబ్బంది ఆ బాధ్యత నిర్వహిస్తున్నారని తెలిపారు. నాగారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ గా అప్ గ్రేడ్ చేసి ప్రజలందరికీ అన్ని రకాల వైద్య సేవలు అక్కడే అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న ఫార్మసిస్ట్, స్వీపర్లకు గత సంవత్సరం నుండి జీతాలు రాక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గత అరవపల్లి మండలంలో ఉన్న నాగారం గ్రామ పిహెచ్ సినే మండల పిహెచ్ సిగా మార్చారని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మండల స్థాయి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా తగిన బిల్డింగు నిర్మాణం చేయాలని సిబ్బందికి సరిపడా రూములు మీటింగ్ హాలు టాయిలెట్స్ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. పస్తాల, డి.కొత్తపెల్లి, వర్ధమానుకోట పల్లె దవఖానాల్లో ఖాళీగా ఉన్న డాక్టర్ల పోస్టులను వెంటనే నియమించాలని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పేషంట్లకు సిబ్బందికి సౌకర్యాలు కల్పించి 24 గంటలు మెరుగైన వైద్య సేవలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి దేవరకొండ యాదగిరి సిపిఎం మండల కమిటీ సభ్యులు కడియం కుమార్, నాయకులు వెంకన్న శ్రీధర్ శివకుమార్ శివకుమార్, శ్రీనివాస్,ఏలేందర్, మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ తెలంగాణ భవనంలో మొట్టమొదటిసారి ఏకలవ్య జయంతికి వేడుకలకు ఆహ్వానం. కోనేటి నరసింహ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పిలుపు

దీ=ా పార్టీ.తెలంగాణ భవనంలో మొట్టమొదటిసారిగా కోనేటి నరసింహ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో. ఏకలవ్యుడు జయంతి 25. శనివారం ఉదయం 9 గంటలకు దీ =ా పార్టీ కార్యాలయంలో జరుపుతున్నాం. ఉమ్మడి రాష్ట్రంలో ఏ పాలకులు గాని ఎరకల ప్రజలను పట్టించుకోని దాఖలాలు లేవు.తెలంగాణ ఏర్పటంక తెలంగాణ ఉద్యమంలో ఎరుకల ప్రజల ను గుర్తించి. మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక తెలంగాణ ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట చంద్రశేఖర రావు గారు ప్రస్తుతం మాజీ సీఎం గారు ఎరుకల ప్రజలను గుర్తించి. ఎరుకల ఆరాధ దైవమైన ఎరుకల నాంచారమ్మ ను భువనగిరిడ యాదాద్రి జిల్లా పోచంపల్లి మండలం. పిల్లాయిపల్లి గ్రామంలో తెలంగాణ ప్రభుత్వంచే ఎరుకల నాంచారమ్మ జాతరను ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహించడం జరిగింది . అట్లాగే ఎరుకల జీవనోపాధి కనుమరుగు అయిపోతుంది కాబట్టి ఎరుకల యువతను కార్పొరేట్ స్థాయిలో వ్యాపారం చేయాలని పిగ్ ఎంఫోవర్మెంటు స్కీం కింద 60 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది. అట్లాగే ఎరుకల ఆత్మ గౌరవం కోసం నిజాంపేట హైదరాబాదులో 1/20 ఎకరం నర భూమి ఇచ్చి. 3 కోట్ల రూపాయలు తో ఎరుకల ఆత్మగౌరభవనం నిర్మించడం జరిగినది. ఎరుకల ప్రజలు రాజకీయంగా వెనుక పడుతున్నారు కాబట్టి. గ్రామీణ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ఎంపీటీసీలు సర్పంచులు జెడ్పిటిసిలు స్థానిక నామినేటెడ్ పదవులు మార్కెట్ డైరెక్టర్లు కేటాయించడం జరిగింది . అలాగనే బిఆర్ఎస్ పార్టీ ఎరకర ప్రజలను రాజకీయంగా వెనుకబడుతున్నావు కాబట్టి బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ ప్రకటించడం జరిగింది. కుట్రలో భాగంగా వారే కారణాలవల్ల బిజెపి కుట్ర తోటి తిరస్కరించబడినది. బిఆర్ఎస్ పార్టీ అధినాయకత్వాన్ని తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం కోనేటి నరసింహ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆధ్వర్యంలో మాజీ మంత్రివర్యులు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక





రామారావు గారిని మరియు తన్నీరు హరీష్ రావు గారిని మాజీ మంత్రివర్యులు మరియు గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి గారిని ఒప్పించి తెలంగాణ భవనంలో ఎరుకల రాజకీయ ఆత్మగౌరవం కోసం ఒప్పించడం జరిగినది మొట్టమొదటిసారిగా తెలంగాణ వి ఆర్ ఎస్ పార్టీ భవనంలో తెలంగాణ ఏకలవ్య జయంతిని జరపాలని దీ=ా పార్టీ నిర్ణయించడం జరిగినది వారి ఆదేశాల మేరకు అందరికీ ఇన్విటేషన్ ఇవ్వడం జరిగినది ఏకలవ్య జయంతి వేడుకలు పాల్గొనడానికి అలాగనే ముఖ్యఅతిథిగా మాజీ మాజీ మంత్రివర్యులు శాసనసభ్యులు ఫ్లోర్



లీడర్ తన్నీరు హరీష్ రావు గారు మాజీ మంత్రివర్యులు సూర్యాపేట శాసనసభ్యులు గుంతకంట్ల జగదీశ్వర్ రెడ్డి గారు తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ గారు శాసనసభ్యులు మాజీ శాసనసభ్యులు హాజరవుతున్నారు లి . కావున తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర కమిటీ. అన్ని జిల్లా అధ్యక్షులు. రాష్ట్ర నాయకులు ముఖ్య నాయకులు. హాజరుకావాలని .కోనేటి నరసింహ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పిలుపునివ్వడం జరుగుతుంది ఆధ్వర్యంలో జరుపుతున్నాము మీరు పిలుపునివ్వడం జరుగుతుంది ఇట్లు
లికోనేటి నరసింహ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్
తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర కమిటీ. చీశేవ. తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ట్యాంక్ ఇవ్వండి పై ఏకలను జయంతి.

# వైద్య వ్యర్థాలను మున్సిపల్ చెత్తలో కలిపితే కఠిన చర్యలు

## ప్రజారోగ్యానికి ముప్పు కలిగించే వారిపై జరిమానాలు, చట్టపరమైన చర్యలు తప్పవు: మున్సిపల్ కమిషనర్ బి. వంశీ కృష్ణ





**నల్గొండ,జూలై 25 : ( అన్వేషనేత్రం ప్రతినిధి ) :**

వైద్య సంస్థల నుంచి వెలువడే జీవవైద్య వ్యర్థాలను సాధారణ మున్సిపల్ చెత్తలో కలపడం చట్టవిరుద్ధమని నల్గొండ మున్సిపల్ కమిషనర్ బి. వంశీ కృష్ణ స్పష్టం చేశారు. నగరంలోని మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో శుక్రవారం ఆయన అధ్యక్షతన భారత వైద్య సంఘం (ఐఎంఏ) ప్రతినిధులతో ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనలు--2026, జీవవైద్య వ్యర్థాల నిర్వహణ నిబంధనలు--2016 అమలుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ఆసుపత్రులు, నర్సింగ్ హోమ్‌లు, క్లినిక్‌లు, నిర్ధారణ కేంద్రాలు, ప్రయోగశాలలు, దంత చికిత్స కేంద్రాలు, పశువైద్య ఆసుపత్రులు తదితర వైద్య సంస్థల నుంచి ఉత్పత్తయ్యే జీవవైద్య వ్యర్థాలను సాధారణ తడి లేదా పొడి చెత్తతో కలపరాదని స్పష్టం చేశారు. అలాంటి చర్యలు చట్టానికి విరుద్ధమే కాకుండా ప్రజారోగ్యం, పర్యావరణానికి తీవ్రమైన ముప్పు కలిగిస్తాయని పేర్కొన్నారు. సూదులు, సిరంజీలు, రక్తంతో కలుషితమైన వస్తువులు, కట్టుకట్లు, చేతి తొడుగులు,



1997 1998లో ఉమ్మడి రాష్ట్రం ఉన్నప్పుడు ఉమ్మడి జిల్లాలో కోదాడ పట్టణంలోని ఆమరణ నిరాహార దీక్షలో మరియు ధర్నా
కార్యక్రమంలో పాల్గొన్న చింతబాబు



# ఆధునిక నేరాలను ఎదుర్కోవాలంటే న్యాయవాదులు నూతన చట్టాలపై నిరంతరం అవగాహన పెంపొందించుకోవాలి: డా. డి. బాలకృష్ణ

**నల్లగొండ,జులై 25 ( అన్వేషనేత్రం ప్రతినిధి ):**

నేటి సమాజంలో నేరాల స్వరూపం వేగంగా మారుతున్న నేపథ్యంలో న్యాయవాదులు కొత్త చట్టాలు, సాంకేతిక పరిణామాలు, డిజిటల్ సాక్ష్యాలపై నిరంతరం అవగాహన పెంపొందించుకోవాలని నల్సార్ యూనివర్సిటీ ఆఫ్ లా, హైదరాబాద్ ఫ్యాకల్టీ డా. డి. బాలకృష్ణ అన్నారు. ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐఏఎల్), నల్లగొండ బార్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం నల్లగొండ బార్ అసోసియేషన్ హాల్‌లో "ఆధునిక నేరాలు మరియు క్రిమినల్ న్యాయవ్యవస్థ -- నూతన సవాళ్లు, న్యాయపరమైన స్పందనలు" అనే అంశంపై న్యాయవాదుల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐఏఎల్ జిల్లా అధ్యక్షుడు కట్టా అనంతరెడ్డి అధ్యక్షత వహించగా, ముఖ్య వక్తగా పాల్గొన్న డా. డి. బాలకృష్ణ ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సాంప్రదాయ నేరాలతో పాటు సైబర్ నేరాలు, ఆర్థిక మోసాలు, డిజిటల్ ఫ్రాడ్లు, కృత్రిమ మేధస్సు (ఏఐ) దుర్వినియోగం, డీప్‌ఫేక్‌లు, డేటా చోరీ, ఆన్‌లైన్ వేధింపులు, అంతర్జాతీయ నేరాలు రోజురోజుకూ పెరుగుతున్నాయని పేర్కొన్నారు. ఈ మార్పులకు అనుగుణంగా క్రిమినల్ జస్టిస్ వ్యవస్థ కూడా ఆధునికీకరణ చెందాల్సిన అవసరం ఉందన్నారు. భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్), భారతీయ నాగరిక సురక్షా సంహిత (బీఎన్ఎస్ఎస్), భారతీయ సాక్ష్య అధినియమం (బీఎస్ఏ) అమల్లోకి వచ్చిన నేపథ్యంలో న్యాయవాదులు వాటి నిబంధనలను లోతుగా అధ్యయనం చేయాలని సూచించారు.




డిజిటల్ సాక్ష్యాలు, ఎలక్ట్రానిక్ రికార్డులు, మొబైల్ ఫోరెన్సిక్ విశ్లేషణ, సీసీటీవీ ఫుటేజ్, సోషల్ మీడియా ఆధారాలు, కాల్ డేటా రికార్డులు వంటి ఆధారాలు నేటి క్రిమినల్ విచారణల్లో కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. ఈ ఆధారాల సేకరణ, సంరక్షణ, న్యాయస్థానంలో వాటి ఆమోదయోగ్యతపై న్యాయవాదులకు సమగ్ర అవగాహన ఉండాలని చెప్పారు. కృత్రిమ మేధస్సు (ఏఐ) ఒకవైపు నేరాల దర్యాప్తుకు ఉపయోగపడుతున్నప్పటికీ, మరోవైపు డీప్‌ఫేక్ వీడియోలు, డిజిటల్ మోసాలు, వ్యక్తిగత గోప్యత ఉల్లంఘనలు వంటి కొత్త సవాళ్లను సృష్టిస్తోందన్నారు. అందువల్ల చట్ట అమలు సంస్థలు, న్యాయవ్యవస్థ, న్యాయవాదులు సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థంగా వినియోగించే సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. నేరాల నియంత్రణలో కేవలం శిక్షలు విధించడం మాత్రమే కాకుండా వేగవంతమైన దర్యాప్తు, శాస్త్రీయ ఆధారాల సేకరణ, బాధితులకు న్యాయం, నిందితుల రాజ్యాంగబద్ధ హక్కుల పరిరక్షణ, పారదర్శక విచారణ వంటి అంశాలకు సమాన ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. రాజ్యాంగం కల్పించిన న్యాయమైన విచారణ, సహజ న్యాయ సూత్రాలు, మానవ హక్కుల పరిరక్షణ క్రిమినల్ జస్టిస్ వ్యవస్థకు మూలస్తంభాలని అన్నారు. సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు వ్యక్తిగత స్వేచ్ఛలను సమతుల్యంగా కాపాడటమే ఆధునిక న్యాయవ్యవస్థ లక్ష్యమని తెలిపారు. న్యాయవాదులు జీవితాంతం విద్యార్థులుగానే ఉంటారని, చట్టాల్లో వస్తున్న మార్పులు, సుప్రీంకోర్టు, హైకోర్టుల తాజా తీర్పులు, సాంకేతిక పరిణామాలపై నిరంతరం అధ్యయనం చేయడం ద్వారానే సమర్థవంతమైన న్యాయ సేవలను అందించగలరని డా. డి. బాలకృష్ణ అన్నారు. కాలానుగుణంగా తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకుంటేనే ఆధునిక నేరాలను సమర్థంగా ఎదుర్కొని సమాజానికి న్యాయం అందించడంలో కీలక పాత్ర పోషించగలరని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐఏఎల్ రాష్ట్ర నాయకులు మల్లెపల్లి ఆదిరెడ్డి, మునగాల నారాయణరావు, నల్లగొండ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆకవరపు సతీష్ కుమార్, కార్యదర్శి బి. అశోక్ కుమార్, న్యాయవాదులు జి. వెంకటేశ్వర్లు, జి. జవహర్ లాల్, భువనగిరి రవి, గుర్రం వెంకట్ రెడ్డి, నాంపల్లి నరసింహ, ఎన్. భీమార్జున్ రెడ్డి, నాగిరెడ్డి, పందుల సైదులు, నాంపల్లి భాగ్య, బి. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

ఆట





# యూకే పిచ్‌లు సవాల్ విసురుతాయి

## అందుకే అక్కడ మేం ఓడిపోయాం

### భారత యువ క్రికెటర్ తిలక్ వర్మ

భారత క్రికెట్ జట్టులో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుని, ప్రస్తుతం జింబాబ్వే పర్యటనలో వైస్ కెప్టెన్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న తెలుగు కుర్రాడు తిలక్ వర్మ విదేశీ పర్యటనలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. అంతర్జాతీయ స్థాయిలో భారత జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్నప్పుడు అభిమానుల నుంచి భారీ అంచనాలు ఉంటాయని చెప్పాడు. ఇదే సమయంలో జట్టు యాజమాన్యం నుంచి బాధ్యతలు ఉంటాయని తెలిపాడు. ఇటీవల ముగిసిన ఐర్లాండ్, ఇంగ్లాండ్ పర్యటనలలో వాతావరణం, పిచ్ పరిస్థితులు ఎంతో భిన్నంగా ఉన్నాయని తిలక్ అభిప్రాయపడ్డాడు. కాగా గత రెండేళ్లలో అంటే టీ20 ప్రపంచకప్ 2024 జరిగిన తర్వాత, భారత జట్టు ఆడిన మ్యాచ్‌లలో మెజారిటీ ఆసియా ఖండంలోనే జరిగాయి. ఈ పరిస్థితుల్లో స్వదేశీ పిచ్‌లతో పాటు ఉపఖండంలోని అనుకూలమైన మైదానాల్లో ఎక్కువగా ఆడిన తర్వాత, నేరుగా విదేశీ పరిస్థితులకు మారి అక్కడ ఆడటం సవాల్‌తో కూడుకున్న విషయమని తిలక్ వర్మ అన్నాడు. ముఖ్యంగా ఇంగ్లాండ్, ఐర్లాండ్ వంటి దేశాల్లో బంతి అనూహ్యంగా స్వింగ్ అవ్వడం, సీమ్ కావడం వల్ల బ్యాటర్లు తమ శైలిని మార్చుకోవాల్సి వస్తుందని అతడు వెల్లడించాడు. ఇదే సమయంలో ఇంగ్లాండ్ జట్టును తిలక్ వర్మ ప్రశంసించాడు. టీ20 ప్రపంచకప్ సెమీఫైనల్స్ వరకు వెళ్లిన ఇంగ్లాండ్ ఎంత అత్యుత్తమమైన జట్టో అందరం చూశామని అతడు గుర్తు చేశాడు. అంతటి పటిష్టమైన జట్టును, వారి సొంత గడ్డపై ఎదుర్కోవడం సవాల్ విసురుతుందని వివరించాడు. విదేశీ వేదికలపై అగ్రశ్రేణి జట్లతో ఆడేటప్పుడు దక్కే అనుభవం యువ ఆటగాళ్లకు భవిష్యత్‌లో ఉపయోగపడుతుందని.. సవాళ్లను ఎదుర్కొనే మానసిక దృఢత్వాన్ని పెంచుతుందని పేర్కొన్నాడు. ప్రస్తుతం జింబాబ్వే పర్యటనలో ఉన్న భారత యువ జట్టుకు తిలక్ వర్మ వైస్ కెప్టెన్‌గా ఉన్నాడు. ఈ పర్యటన ద్వారా మళ్లీ పాత ఫామ్‌ను అందుకోవాలని చూస్తున్నాడు. విదేశీ పర్యటనలలో ఎదురైన ఓటములు, కష్టమైన పరిస్థితుల నుంచి పాఠాలు నేర్చుకుని.. మెరుగ్గా రాణిస్తామని ధీమా వ్యక్తం చేశాడు. ఐర్లాండ్ చేతిలో 0–2, ఇంగ్లాండ్ చేతిలో 0–4 తేడాతో భారత్.. టీ20 సిరీస్‌లలో ఓడిపోయింది. జులై 23 నుంచి భారత్, జింబాబ్వే టీ20 సిరీస్ ప్రారంభం కానుంది.

# వైభవ్ ఆటగాడిని చూడలేదు

## సూర్యవంశీపై హర్భజన్ సింగ్ ప్రశంసల జల్లు

టీమిండియా టీనేజ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీపై మాజీ క్రికెటర్ హర్భజన్ సింగ్ ప్రశంసల జల్లు కురిపించాడు. వైభవ్ లాంటి ఆటగాడిని తాను ఇప్పటివరకు చూడలేదని కొనియాడాడు. వైభవ్ అత్యంత ప్రతిభావంతమైన ఆటగాడని, గతంలో ఏ ఆటగాడు సాధించని ఘనతను అందుకుంటున్నాడని కితాబిచ్చాడు. ఇంగ్లండ్ పర్యటనలో అంతర్జాతీయ అరంగేట్రం చేసిన వైభవ్ సూర్యవంశీ మరో కీలక పోరుకు సిద్ధమయ్యాడు. ఇంగ్లండ్‌తో వరుసగా మూడు మ్యాచ్‌ల్లో విఫలమైన వైభవ్.. జింబాబ్వేతో మూడు టీ20ల సిరీస్‌లో బరిలోకి దిగనున్నాడు. గురువారం హరారే వేదికగా జరిగే మ్యాచ్‌తో ఈ సిరీస్‌కు తెరలేవనుంది. ఈ సిరీస్ నేపథ్యంలో జియోస్టార్ షోలో మాట్లాడిన హర్భజన్ సింగ్.. వైభవ్ సూర్యవంశీ ఫియర్‌లెస్ బ్యాటింగ్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ప్రస్తుతం వైభవ్ సూర్యవంశీ ఆడుతున్నట్లు గతంలో ఎవరూ ఆడలేదు. అతను అసాధారణ నైపుణ్యం కలిగిన ప్లేయర్. ఇలాంటి ఆటగాడిని నేను ఇప్పటి వరకు చూడలేదు. ఒకప్పటి యువతకు.. ఇప్పటి కుర్రాళ్లకు మధ్య ఉన్న ప్రధాన వ్యత్యాసం మీడియా, సోషల్ మీడియా. అప్పట్లో కూడా ఇలాంటి ఆటగాళ్లు ఉన్నారేమో. కానీ ఈ రోజుల్లో సోషల్ మీడియా ద్వారా ఎక్కువగా వెలుగులోకి వస్తున్నారు. ఫియర్‌లెస్ మనస్తత్వం, తమకు నచ్చే విధంగా ఆడే ఆటగాళ్లను జనాలు అంగీకరించడమే ఆటలో వచ్చిన అతి పెద్ద మార్పు.'అని హర్భజన్ సింగ్ పేర్కొన్నాడు. వైభవ్ ఐపీఎల్ అరంగేట్రానికి ముందు జరిగిన ఓ సంఘటనను కూడా హర్భజన్ సింగ్ ఈ సందర్భంగా గుర్తు చేశాడు. 'రాజస్థాన్ రాయల్స్ కోచ్‌గా రాహుల్ ద్రవిడ్ ఉన్న సమయంలో వైభవ్ సూర్యవంశీని తొలి బంతిని ఎలా ఆడుతావు? అని అడిగాడు. దానికి వైభవ్.. అది నా జోన్‌లో ఉంటే సిక్స్ బాదుతానని బదులిచ్చాడు.



RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

సినిమా
CINEMA



# సంక్రాంతి బరి నుంచి చిరు తప్పుకున్నారా ?

ఒకప్పుడు సంక్రాంతి అంటే తెలుగు సినీ పరిశ్రమకు పెద్ద పండుగగా భావించేవారు. ఆ సీజన్‌లో సినిమా విడుదలైతే భారీ వసూళ్లు ఖాయమనే నమ్మకం నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్లలో ఉండేది. కానీ గత కొన్నేళ్లుగా పరిస్థితులు పూర్తిగా మారిపోయాయని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. ఒకేసారి పలువురు స్టార్ హీరోల సినిమాలు బరిలోకి దిగుతుండటంతో థియేటర్ల కోసం తీవ్ర పోటీ నెలకొంటోంది. ఫలితంగా స్క్రీన్లు పంచు కోవాల్సి రావడం, కలెక్షన్లు విడిపోవడం వల్ల ఆశించిన స్థాయిలో లాభాలు రావడం లేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో మెగాస్టార్ చిరంజీవి హీరోగా దర్శకుడు బాబీ తెరకెక్కిస్తున్న భారీ చిత్రంపై ఓ ఆసక్తికర ప్రచారం సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. మొదట ఈ సినిమాను సంక్రాంతి కానుకగా విడుదల చేయాలని చిత్రబృందం భావించినప్పటికీ, ప్రస్తుతం ఆ నిర్ణయాన్ని పునఃసమీక్షిస్తున్నట్లు టాలీవుడ్‌లో వార్తలు వినిపిస్తున్నాయి. భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ చిత్రానికి బాక్సాఫీస్ వద్ద గరిష్ట స్థాయిలో వసూళ్లు రావాలంటే పోటీ లేకుండా సోలోగా విడుదల చేయడం ఉత్తమమనే ఆలోచనలో నిర్మాతలు ఉన్నట్లు సమాచారం.

# ఆలయ ఉత్సవాల్లో విజయ్, త్రిషలతో బ్యానర్

## ఇద్దరిపై కేసు నమోదు చేసిన పోలీసులు

కోలీవుడ్ స్టార్ హీరో, తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్, స్టార్ హీరోయిన్ త్రిష పేర్లు గత కొంతకాలంగా సోషల్ మీడియాలో తరచూ చర్చకు వస్తున్నాయి. వీరిద్దరి గురించి పలు రకాల ప్రచారాలు జరుగుతున్నప్పటికీ, వాటిపై అధికారికంగా ఎలాంటి స్పష్టత లేదు. ఈ నేపథ్యంలో తమిళనాడులో జరిగిన ఓ ఆలయ ఉత్సవంలో విజయ్, త్రిష చిత్రాలతో ఏర్పాటు చేసిన బ్యానర్ ఇప్పుడు తీవ్ర వివాదానికి దారితీసింది. తమిళనాడులోని సేలం జిల్లా ఆత్తూర్‌లో జరుగుతున్న మారియమ్మన్ ఆలయ ఆషాఢ ఉత్సవాల సందర్భంగా కొందరు యువకులు ప్రత్యేక బ్యానర్‌ను ఏర్పాటు చేశారు. ఆ బ్యానర్‌లో విజయ్‌ను పది తలల రావణాసురుడి రూపంలో, త్రిషను అమ్మవారి రూపంలో చిత్రీకరించారు. ఈ డిజైన్ స్థానికంగా మాత్రమే కాకుండా సోషల్ మీడియాలో కూడా వేగంగా వైరల్ అయింది. బ్యానర్ బయటకు రావడంతో నెటిజన్లు, స్థానికులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. పవిత్రమైన ఆలయ ఉత్సవాల్లో సినీ ప్రముఖుల చిత్రాలను ఈ విధంగా ఉపయోగించడం సరికాదని పలువురు విమర్శించారు. ముఖ్యంగా దేవతా రూపాలతో నటీనటులను పోల్చి చూపడంపై ఆగ్రహం వ్యక్తమైంది. ఈ విషయం పోలీసుల దృష్టికి వెళ్లడంతో అధికారులు వెంటనే స్పందించారు. వివాదాస్పద బ్యానర్‌ను తొలగించడంతో పాటు, దానిని ఏర్పాటు చేసిన ఇద్దరు యువకులపై కేసు నమోదు చేసినట్లు సమాచారం. ప్రస్తుతం ఘటనపై పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు.

# నన్ను అపార్థం చేసుకున్నారు

## నాకెలాంటి సర్జరీ జరగలేదన్న బిగ్‌బి

బాలీవుడ్ మెగాస్టార్ అమితాబ్ బచ్చన్ ఇటీవల చేసిన సోషల్ మీడియా పోస్ట్ దేశవ్యాప్తంగా ఆందోళనకు గురిచేసిన సంగతి తెలిసిందే. శస్త్రచికిత్స, ఐసీయూ, కోలుకునే పక్రియ గురించి ఆయన చేసిన వ్యాఖ్యలతో అమితాబ్‌కు సర్జరీ జరిగిందని అభిమానులు భావించారు. అయితే ఈ ప్రచారాలపై తాజాగా ఆయన స్వయంగా స్పందిస్తూ పూర్తి క్లారిటీ ఇచ్చారు. బిగ్ బీ తన బ్లాగ్‌లో శస్త్రచికిత్స అనంతరం కోలుకోవడం ఎంత కష్టమో వివరిస్తూ ఓ పోస్ట్ చేశారు. దీంతో ఆయన ఇటీవల ఆస్పత్రిలో చికిత్స పొందారని, సర్జరీ చేయించుకున్నారని వార్తలు వైరల్ అయ్యాయి. ఈ నేపథ్యంలో తాజాగా ఆ పోస్టు వెనుక అసలు ఉద్దేశాన్ని అమితాబ్ వివరించారు. నాకు ఎలాంటి శస్త్రచికిత్స జరగలేదు. నేను పూర్తిగా ఆరోగ్యంగానే ఉన్నాను. నా పోస్ట్‌ను చాలా మంది తప్పుగా అర్థం చేసుకున్నారు అని ఆయన స్పష్టం చేశారు. శస్త్రచికిత్స తర్వాత ఐసీయూ నుంచి ఇంటికి వచ్చిన వ్యక్తి ఎదుర్కొనే క్లిష్ట పరిస్థితులను కేవలం ఒక ఉదాహరణగా మాత్రమే ప్రస్తావించానని చెప్పారు. ఇటీవల జరిగిన అర్జెంటీనా?స్పెయిన్ ఫిఫా మ్యాచ్‌ను ఉద్దేశించే ఆ వ్యాఖ్యలు చేశానని అమితాబ్ వెల్లడించారు. ఒక ఛాంపియన్ ఓడిపోయిన తర్వాత తిరిగి నిలబడటం ఎంత కష్టమో చెప్పాలనుకున్నాను. ఫిఫా ఫైనల్‌లో స్పెయిన్ చేతిలో అర్జెంటీనా ఓడిన తర్వాత మెస్సి పరిస్థితిని ఊహించుకుని ఆ పోస్ట్ రాశాను. కానీ, అది నా ఆరోగ్యానికి సంబంధించినదిగా అందరూ భావించారు అని వివరించారు. అమితాబ్ ఇచ్చిన ఈ వివరణతో అభిమానులు ఊపిరిపీల్చుకున్నారు.



Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434